స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి


జమీన్ రైతు

సంపుటి : 79 సంచిక 26 27-6-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

షైన్
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
డా॥ SK. మహమ్మద్ అలీ

a hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

ఇదెక్కడి గూండాగిరి?



నెల్లూరు చిల్డ్రన్స్ పార్కు రోడ్డులో నిర్మిస్తున్న అపార్టుమెంటు దగ్గర ఎమ్మెల్యే ఆజ్ఞ మేరకు కార్పొరేషన్ అధికారులు చేయించిన విధ్వంసం.

చింతారెడ్డిపాళెం రోడ్డు సమీపంలో, చిన్నపిల్లల పార్కు ప్రక్కన కడుతున్న ఒక అపార్టుమెంటు భవంతిని కార్పొరేషన్ అధికారులు వున్నట్లుండి కూల్చి వేశారు. పై భాగంలో రెండంతస్తుల గోడలను, ఇటుక మిగలకుండా ధ్వంసం చేశారు. కనీసపాటి నోటీసు ఇవ్వడం కానీ, ఎందుకు కూలగొడుతున్నది కానీ భవన నిర్మాతలకు చెప్పలేదు. బందిపోటు దొంగలు అర్ధరాత్రి వూళ్ల మీద పడి దాడులు చేసిన చందంగా, ట్రాక్టర్ల నిండా కూలీలను ఎక్కించుకుని, పారలు గడ్డపారలు చేత పట్టుకుని వెళ్లి, మాట మంతీ లేకుండా నేరుగా భవనంపై పడి పగలగొట్టడం ప్రారంభించారు.

ఈ దుర్మార్గానికి కారణం మహా ఘనత వహించిన నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి గారట. ఆయనకు ఆ భవనం కడుతున్న వారి మీద కోపం వచ్చింది. కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పులిమి శైలజ, తనకు ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసును హైకోర్టులో సవాలు చేయడానికి ఈ భవన నిర్మాతలు ఆర్థిక సహాయం చేశారని ఎమ్మెల్యే దొర వారికి ఎవరో చెప్పారట. దానితో ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ధిక్కారమును సహించలేని దుర్యోధన సార్వభౌముడి వలె ఆవేశంతో వూగి పోయాడు. ఎమ్మెల్యే కాళ్లు కడిగి నెత్తిన చల్లుకోవడం తమ విద్యుక్తధర్మంగా భావించే అధములైన అధికారులతో నిండిన పాప కూపం కదా నెల్లూరు కార్పొరేషన్? కమీషనర్ ఆంజనేయులు, సిటీ ప్లానింగ్ అధికారి ధనుంజయరెడ్డి తదితరులు ఎమ్మెల్యే వుస్కో అంటే వారిపై భౌ... భౌ మని అరుస్తూ కరవడానికొచ్చే కుక్కల వలె ఆ భవంతి పైన పడ్డారు. ఎమ్మెల్యే గారి ఆదేశాలను తుచ తప్పకుండా పాటించారు. తీరా విచారణ చేస్తే, మేయర్‌కు ఈ భవన నిర్మాతకు ఎటువంటి సంబంధం లేదని తేలింది. ఇదేమి అన్యా

మేయర్‌కు సాయం చేశారనే అనుమానంతో ఒక భవంతిని కూలగొట్టారు కార్పొరేషన్ అధికారులు. ఐసిఐసిఐ బ్యాంకులో మేయర్ కుమార్తె అకౌంట్ల మీద ఆరా తీశారు మాగుంట సంస్థ ఉద్యోగులు. మేయర్‌కు ఎవరు ఏ రూపంలో తోడ్పాటు అందించినా అంతు చూస్తామని హెచ్చరికలు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి కార్పొరేషన్ రాజకీయం నెల్లూరును గూండా రాజ్యంగా మార్చివేస్తున్నది.

కోపం చూసి తల్లడిల్లి పోయారు. తాము ప్రజలకు బాధ్యులైన అధికారులమని మర్చిపోయి, ఎమ్మెల్యే ఎవరి మీద

తరువాయి 16వ పేజీలో

ఆంధ్ర మరియు చెన్నైలలో ప్రఖ్యాతిగాంచిన ఇంజనీరింగ్ కాలేజీల నందు అతి తక్కువ డొనేషన్స్ మరియు అతిసాధారణ ఫీజులతో అడ్మిషన్స్
MBBS మరియు BDS కోర్సులకు అతి తక్కువ ప్యాకేజీలతో అడ్మిషన్స్ కొరకు మమ్ములను సంప్రదించండి.
MBBS
BDS
B.Tech (All Branches)
MCA
MBA
M. Tech
CARE EDUCATIONAL CONSULTANCY
శ్రీ సాయి కాంప్లెక్స్
నెల్లూరు - 524001
92464 28028
92464 88688
92469 28028
92469 18018

బెంగుళూరు సిటీకి దక్షిణమున ఎలక్ట్రానిక్ సిటీ మరియు బయోకాన్‌కి దగ్గరలో 200 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్
ur Castles integrated residential layout
BMRDA Approved Lao/144/2007-08
Launching on 27th June
Launching offer Rs. 599/- Per Sq.ft.
మొదటి 100 మంది కస్టమర్లకు గ్యారంటీ బంపర్ బహుమతులు
ఫ్లాట్ కొంటే ఫ్లాట్ ఫ్రీ * 50% తగ్గింపు * కారు * కరిష్మా బైక్ * గోల్డ్ నెక్లెస్ * LCD TV మరియు హోమ్‌థియేటర్ * గోల్డ్ కాయిన్
Features & Amenities
- Rainwater Flow Canal and underground Drainage system.
- Underground Electrical, Telephone and TV Cables.
- Wide Main Roads with Twin tracks.
- Land scaped Area and Tree Avenue.
- Round the clock Security.
- Black Top wide Roads.
- Overhead Tank for 24 Hours water.
27వ తేది ప్లాట్ బుక్ చేసిన వారికి ఒక గోల్డ్ కాయిన్ ఉచితం
యుఆర్ బిల్డర్స్ & డెవలపర్స్, బెంగుళూరు
ur builders & developers, BANGALORE
Website : www.urdevelopers.com Mail : info@urdevelopers.com
Phone : 080 - 25727201 / 02. Fax : 080 - 25727203
For More Details Contact : Mobile : 99660 09900, 094495 95141 / 146

70 ఏళ్లు క్రితం ఈ వారం

నెల్లూరు ముచ్చట్లు

కొత్త రైల్వేస్టేషన్

నెల్లూరుకు అదృష్టం పొర్లింది. ఇది వరకున్న స్టేషనుగాక ముత్తుకూరు గేటు వద్ద మరొక రైల్వేస్టేషను కట్టబోతున్నారు. ఆ స్టేషను కొండాయపాళెమని రైల్వే పురోహితుడు నామకరణం చేశాడు. దాన్ని ఎవరూ ఒప్పడం లేదు. "ముత్తుకూరు గేటు" అనమంటున్నాము మేము.

మునిసిపల్ గోల

అన్ క్వాలిఫైడ్ యునాని డాక్టరు యాహ్యాలి సాహెబ్ గారి ఎలెక్షన్ ప్రచారం ఆత్మకూరు తాలుకాలో గాఢంగా సాగించినందుకు కాబోలు పెరసనల్ అలవెన్సు రు.30 ప్రసాదించారు. ప్రజల మునిసిపల్ డబ్బులో నుంచి, దాన్ని మూన్నాళ్ల కమీషనర్ కోదండ రామిరెడ్డి గారు గొరిగారట. దానికి మేము అభినందిస్తున్నాం రెడ్డిని. అయితే అలాంటి వారినందర్నీ ఒకే మాటు గొరకమంటం ప్రజల మీద భరింపరాని పన్ను లేసేది ఆ మొత్తాలు యిలా జీతాల క్రింద ఖర్చు పెట్టేది.

సివిల్ కేసులు తగ్గినవి

ఈ సంవత్సరం కోర్టులు తెరచిన రోజు నెల్లూరు మునసబు కోర్టులో 135 కేసులు మాత్రమే దాఖలైనవట పాపం. భూలోక కలహ భోజులైన వకీళ్లు ఈ సంఖ్య చాలదని దిగులు పడుతున్నారు.

కాలేజి కమిటీ

టి.వి.శివరామయ్యగారు ఇక్కడ గూడా గెల్వలేదు. గెల్చిన రేబాల దశ రధరామిరెడ్డి గారు గూడా రాజీనామా పెట్టారు. కారణాలను గూర్చిన వదంతులు అనంతం. మనకెందుకా గొడవ, ఆ కాళీ బడ్డ సీటుకు మరువూరు కోదండరామిరెడ్డి పోటీ చేస్తాడట.

1-7-1938

పేజీలు: 12 వెల: అర్ధణా

అధికార మదం

అవధులు లేని అధికారం అవధులు లేని అహంకారానికి దారి తీస్తుందని ఒక ఇంగ్లీషు సామెత. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి విషయంలో ఈ సామెత నిజమేనన్పిస్తున్నది. ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకుడు శ్రీనివాస్‌ను అరెస్టు చేసి జైలుకు పంపడం వెనుక ఆయనలోని అహంభావ పూరిత వైఖరి నిజంగా వ్యక్తమౌతుందన్నది నిజం. దళిత ఉద్యమ నేతలు అధికార పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా, వారు బాడుగకు పెట్టుకున్న వారి వలె పని చేస్తున్నారని ఒక వార్తా కథనం ప్రచురించింది ఆంధ్రజ్యోతి. ఇది తమ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనని మండి పడ్డాడు మాదిగ దండోరా నేత మంద కృష్ణ మాదిగ. ఆ ఉక్రోషంతో ఆ దిన పత్రిక కార్యాలయం మీద దాడి జరిపించాడు. రిసెప్షన్‌లో పెట్రోల్ పోసి మంట పెట్టారు ఆందోళనకారులు. అదృష్టం బాగుండి ప్రమాదం తప్పింది కానీ, లేకుంటే ఆ విధ్వంసంలో ఒకరిద్దరు సిబ్బంది సజీవ దహనమయ్యే ప్రమాదం జరిగింది అక్కడ. ఈ దౌర్జన్యానికి నిరసనగా అన్ని పత్రికల పాత్రికేయులు ఆందోళన జరిపారు. అందులో భాగంగా మంద కృష్ణ మాదిగ దిష్టిబొమ్మను వూరేగించి, దహనం చేశారు. దళితుడైన తన దిష్టి బొమ్మను దహనం చేయడం, చెప్పులతో కొట్టడం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధ చట్టం క్రింద నేరమని పోలీసులకు ఫిర్యాదు చేశాడు మంద కృష్ణ మాదిగ. తాను పెట్టిన కేసుపై తక్షణం చర్య తీసుకోవాలని, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకుడిని, యజమానిని జైలులో పెట్టాలని పదే పదే ఒత్తిడి తెచ్చాడు. దాని ఫలితమే ఈ అరెస్టులు.

అయితే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధ చట్టంలో దళితుల దిష్టి బొమ్మలు తగలబెట్టడం నేరమనే ప్రస్తావన ఎక్కడైనా వుందా అన్నది న్యాయ నిపుణులు తేల్చవల్సిన విషయం. ఒకవేళ చట్టంలో ఆ వసతి వున్నా, ఆ నేరానికి ఆ సంపాదకుడు పాల్పడినట్లు ఆధారాలు వున్నాయా లేవా అన్నది కూడా న్యాయస్థానాలు నిర్ణయించవల్సిన అంశం. అయితే, అరెస్టులు జరిగిన తీరు, తదనంతర పరిణామాలు చూస్తే మాత్రం, ఇందులో రాజకీయ ప్రమేయం, పలుకుబడి స్పష్టంగా కనపడి పోతున్నాయి. ఆ సంఘటన జరిగిన ఇరవై రోజుల తర్వాత అరెస్టు కోసం వచ్చారు పోలీసులు. విచారణకు అంత వ్యవధి తీసుకున్నవారు, చట్టం ప్రకారం ఈ అంశాన్ని కోర్టుకు నివేదించి, అరెస్టు వారెంటు తీసుకుని వుంటే, వారిని తప్పు పట్టడానికి అవకాశం వుండేది కాదు. డిజిపి ఎస్ఎస్పి యాదవ్, ముఖ్యమంత్రి పేషీలో కూర్చొని, అక్కడ నుంచే అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసు అధికారులకు ఫోన్లలో ఆదేశాలు జారీ చేయడం, ఇంకా ఆలస్యం ఎందుకని బెదరించడం అందరి చెవిన పడింది. దాన్ని బట్టే ఈ అరెస్టులు ఎందుకు చేస్తున్నారో, ఎవరు చేయిస్తున్నారో అర్థమై పోయింది.

ఆంధ్రజ్యోతి, ఈనాడు దిన పత్రికల యజమానులు తనను శత్రువుగా చూస్తున్నారని, అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బహిరంగంగా ప్రకటన చేసిన మరుసటి రోజే ఈ పరిణామం తటస్థించడం గమనించవల్సిన విషయం. ఫ్యాక్షన్ నేపథ్యం నుంచి రాజకీయాలకు వచ్చిన ఆయన, ఫక్తు ఫ్యాక్షనిస్టు వలెనే తన శత్రువులను అణిచి వేయడానికి చూస్తున్నాడన్నది స్పష్టం.

ఒక ప్రధాన దినపత్రిక సంపాదకుడిని, ఆ పత్రికా కార్యాలయానికి వెళ్లి అరెస్టు చేయడమనేది రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఎమర్జన్సీ చీకటి రోజులలో కూడా అంత సాహసానికి ఒడిగట్టలేదు అప్పటి ప్రభుత్వాలు. పత్రికలనేవి ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటివి. వాటి మీద దౌష్ట్యం చేసి, వార్తా స్వేచ్ఛను హరించాలని ప్రభుత్వాలు ప్రయత్నించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయచూడడం క్రిందే లెక్క. ఇటీవల జరిగిన తెలంగాణా ఉప ఎన్నికలలో గెలుపు, తదనంతరం ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ లుకలుకలతో బలహీనపడడం వంటి సంఘటనలు ముఖ్యమంత్రిలో మితిమీరిన ఆత్మవిశ్వాసం పెంచాయి. తాను ఏమి చేసినా ఎవరూ ఏమీ చేయలేరనే అహంకారం ప్రజ్వరిల్లుతున్నది. దాని విష ఫలితమే ఈ పోకడ.

పత్రికల పీచమణచడానికి ప్రయత్నం చేసిన రాజకీయవాదులను ప్రజలు శంకరగిరి మాన్యాలు పట్టించిన దాఖలాలు చరిత్రలో ఎన్నో వున్నాయి. హిట్లర్ వంటి నియంతలు కూడా పత్రికల నోరు నొక్కలేక పోయారు. ఆ చారిత్రక సత్యాలేవీ తెలుసుకునే స్థితిలో లేడు ముఖ్యమంత్రి. అధికార మదం ఆయన తలకు పూర్తిగా ఎక్కి వుంది. పత్రికా స్వాతంత్ర్యం రాజ్యాంగం ప్రసాదించిన పవిత్రమైన హక్కు దాన్ని కాపాడుకోవడం ఎట్లానో పత్రికా రంగంలో వుండే వారికి బాగా తెలుసు. అరెస్టులు, జైళ్లు ఏ పత్రికనూ భయపెట్టలేవు; ఆ బెదరుతో ప్రభుత్వానికి దాసోహం అనే దుర్గతి ఏ పత్రికకూ పట్టదు. నిర్భయంగా వార్తలు వ్రాసిన నేరానికి ప్రభుత్వ దౌర్జన్యాలకు గురౌతున్న ఆంధ్రజ్యోతి సంపాదక వర్గానికి యావత్ పత్రికాలోకం బాసటగా నిలుస్తుంది. మనో ధైర్యం కల్పిస్తుంది. కలం ఆగ్రహానికి రాజకీయ వాదులు మట్టి కల్సి పోవల్సిందే తప్ప, రాజకీయ వాదుల దుర్మార్గాలకు కలం గొంతు మూగపోదు. అది సత్యం.

50 ఏళ్లు క్రితం ఈ వారం

క్రొత్త కలెక్టరు

క్రొత్త కలెక్టరు ఎ.శ్రీనివాసాచారి గారు 23వ తేదీ చార్జి తీసుకున్నారు. శ్రీనివాసాచారి గారు 35 ఏండ్ల యువకులు. ఉత్సాహవంతులు, కార్యదక్షులట. అప్పుడే పరిపాలనా వ్యవహారాలలో చురుకుదనం, సూక్ష్మబుద్ధి, పరిశీలనా శక్తి ప్రదర్శిస్తున్నారట. ప్రజల పట్ల గౌరవ మర్యాదలు తాబేదారుల పట్ల కొంత కరుకుదనం చూపుతున్నారని, పనిలో ఆలస్యం జరిగితే సంజాయిషీ కోరుతున్నారని వినికిడి. ఫైల్ల మీద వీరి భాషా ప్రయోగం అర్ధంగాక నిమ్మటుపులు జాడవలసిన అవసరం ఏర్పడుతున్నదని వీరి పరిపాలనా విధానమును పాత ఐసిఎస్ కలెక్టరు టాటన్ హామ్‌తో పోల్చదగునని ఉద్యోగులంటున్నారు.

రూపాయకు రెండు శేర్లు బియ్యం యిప్పించాలె!

నెల్లూరు టౌన్ సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం 18వ తేదీ జరిగి, చౌక డిపోలు పెట్టి రూపాయకు రెండు శేర్లు బియ్యం ప్రజలకు అమ్మించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించ బడింది. మద్రాసు రేవు కార్మికులపై జరిగిన పోలీసు కాల్పులకు విచారిస్తూ, కార్మిక నాయకుడు చక్రయ్య శెట్టి గారి మరణానికి సానుభూతి తెల్పుతూ గూడా తీర్మానించబడింది.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు పుట్టి 1కి	320-0-0
కొత్త మొలగొలుకులు పుట్టి 1కి	294-0-0
బియ్యం కొత్తవి 160 పౌనుల కట్ట	40-0-0
పాత బియ్యం 160 పౌనుల కట్ట	44-0-0

27-6-1958

పేజీలు: 12 వెల: 0-3-0

మేయర్ మంచి పని చేసింది

తనను అకారణంగా ఇబ్బంది పెడుతున్న నెల్లూరు ఎమ్మెల్యే, ఆయనను సమర్థిస్తూ షోకాజ్ నోటీసు జారీ చేసిన ప్రభుత్వంపై మేయర్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. దీనిపై తుది తీర్పు ఏదైనా మేయర్‌కు నెల్లూరు మహిళంతా అండగా నిలవాలి. మేయర్‌గా శైలజారెడ్డి స్వతంత్రంగా పని చేయకపోవడానికి కారకులెవరో అందరికీ తెలుసు. ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చను, మరెవరినో మేయర్ చేయను ఎమ్మెల్యే చాలా తప్పులు చేశారు. రాజకీయంగా ఆయనకు విదురులేక పోయినా ఎమ్మెల్యే చేస్తున్న తప్పుల్ని ప్రజలు గమనిస్తూనే వున్నారు.

పి.అరుణకుమారి నెల్లూరు

అల్లరి మూకల ఆట కట్టించాలి!

పోలీస్‌శాఖ జంక్షనల్ వీడియో గ్రాఫీ విషయమై కొంత మంది బాధ్యతాయుతమైన వ్యక్తులకు శిక్షణ నిచ్చి నియమించాలని తలపోసింది. కానీ ఎందువల్లో ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. నెల్లూరు నగరంలోని లెక్కలేనన్ని నివాసిత ప్రాంతాల కూడళ్లు, రహదారుల ప్రక్కన అల్లరి మూకలు తిష్టవేసి, దారినపోయే మహిళలను అదే పనిగా ఇబ్బంది పెడుతున్నారు. నేరస్తులు ఎక్కువ సంఖ్యలో నివసించే ప్రాంతాల్లో అల్లరి మూకలు మరింతగా విజృంభిస్తున్నాయి. వీరి పని పట్టేందుకు ప్రత్యేక జంక్షనల్ వీడియోగ్రాఫీనే పరిష్కార మార్గమని పోలీసు పెద్దలు గమనిస్తే సగం నేరాలు తగ్గుతాయి.

నెమలి రాధాకృష్ణ నెల్లూరు

జనవాణి

చిరంజీవి స్పందించాలి!

చిరంజీవి రాజకీయాల్లోకి వచ్చి ఏం చేస్తాడో తెలియదు గాని ప్రస్తుతం చిరంజీవి చుట్టూ వున్న కోటరి అంత మంచిది కాదు. చిరంజీవిని ఎవరైనా ఏదైనా అంటే సోదరుడు పవన్‌కళ్యాణ్ చేతిలో తుపాకి పట్టుకొని కాల్చేస్తాడు. చిరంజీవిపై పొరపాటున వాఖ్యానించినా అభిమాన సంఘాల వారిని పురికొల్పను మరో సోదరుడు నాగబాబు రెడీ. చిరంజీవిని గుప్పిట పట్టి ఆడించను బావమర్ది అల్లు అరవింద్, డాక్టర్ మిత్రా, కుమారుడు చరణ్‌తేజ, అల్లుడు అర్జున్ కాచుకొని కూర్చొని వున్నారు. వీరంతా రాజ్యాంగేతర శక్తులు కారా? వీరినందరిని దగ్గరక్కూడా రానివ్వనని చిరంజీవి స్వయంగా చెప్పాలి. అప్పుడే ఆయనపై నమ్మకం కుదిరేది.

ఆర్.రాజగోపాల్ నెల్లూరు

కస్తూరిబా కళాక్షేత్రంలో మద్యం టెండర్లా?

సారా వ్యతిరేక పుణ్యమంలో జిల్లా కీర్తిపతాకలు దశదిశలా వ్యాపించాయి. అటువంటి జిల్లాలో గతవారం జరిగిన మద్యం టెండర్లలో 350కు మించని షాపులకు 160 కోట్ల రూపాయలకు వ్యాపారులు పాడుకున్నారు. విచిత్రమేమంటే మద్యపానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన జాతిపిత మహాత్మాగాంధీ సతీమణి కస్తూరిబా స్మృత్యంకంగా నిర్మించిన కస్తూరిబా కళాక్షేత్రంలో సారా వేలాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. ప్రక్కనే వున్న కస్తూరిదేవి స్కూల్లో మద్యం షాపులు చేజిక్కించుకోను వచ్చిన వ్యక్తులకు కారు పార్కింగ్ చేసుకొనే వసతి కల్పించారు. ఇంతకన్నా అన్యాయం ఇంకొకటి వుందా?


బి.కోటేశ్వరరావు కోవూరు

శృంగారం పట్ల హిపోక్రసీ వద్దు!

దాంపత్య జీవనంలో మాధుర్యాన్ని పెంపొందించుకోవడానికి అన్యోన్యత అవసరమని కౌన్సిలింగ్ ద్వారా మాత్రమే గ్రహించగలిగామంటున్నారు; సెక్స్ అండ్ మెరైటల్ కౌన్సిలింగ్ పొందిన దంపతులు. దీన్ని బట్టి పరిశీలిస్తే వివాహమైన వెంటనే భార్యాభర్తలు సెక్స్ అండ్ మెరైటల్ కౌన్సిలింగ్ పొందడం ఎంత శ్రేయస్కరమో స్పష్టమవుతుంది. నిజానికి ఎంతోమందికి శృంగారాంశాల గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి వుంటుంది. అయినా శృంగారాంశాల పట్ల డాక్టర్ల వద్ద సలహా పొందడం కూడా నవబు కాదన్నట్లు వ్యవహరిస్తారు. ఈ ధోరణి మారాలి.

డాక్టర్ ఇ.రాజగోపాల్‌రెడ్డి నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు



ఆంధ్రజ్యోతి ఎడిటర్ అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరులో ప్రదర్శన చేస్తున్న జర్నలిస్టులు.

నెల్లూరులో బృందా కారత్

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు, ఎమ్పీ బృందాకారత్ 22వ తేదీ నెల్లూరు వచ్చారు. ఇటీవల మరణించిన నెల్లూరు డాక్టర్ల కుల గురువు డాక్టర్ జెట్టి శేషారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ శేషారెడ్డి నిస్వార్థ సేవకు నిలువుటద్దం డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలని ప్రశంసించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జక్కా వెంకయ్య, జిల్లా కార్యదర్శి టి.పి. భానురాజా కూడా బృందాకారత్ వెంట వుండినారు.

దందాలు మానమన్న బి.వి. రాఘవులు

ఇటీవల రెండుసార్లు నెల్లూరు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులు జిల్లా నాయకులకు పార్టీ పటిష్టత, క్రమశిక్షణ పట్ల పలు సూచనలు, సలహాలిచ్చినట్లు ఆలస్యంగా తెలిసింది. తీవ్రాతి తీవ్ర అవినీతి ఆరోపణలు వచ్చిన సిఐటియు నేత నారు కృష్ణయ్యను పార్టీ నుంచి దూరంగా పెట్టమని చెప్పడంతోపాటు పార్టీని అడ్డం పెట్టుకొని స్వంత దందాలు చేస్తున్న వారందరినీ రాఘవులు సుతిమెత్తగానే మందలించినట్లు తెలిసింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో ఎక్కడ నుంచి పోటీ చేస్తే బాగుంటుందన్న విషయమై కూడా పార్టీలో సవివర చర్చ జరిగిందట.

ఆగిన డిఎస్పీల బదలీలు

నెల్లూరు నగర, నెల్లూరు రూరల్ డిఎస్పీలుగా పోస్టింగులు పొందిన ప్రకాష్‌రావు (హైదరాబాద్), రవూఫ్ (హైదరాబాద్) ఆది, సోమవారాల్లో బాధ్యతలు తీసుకొన్నారు. ఈ సంతోషం వీరికి కొన్ని గంటలపాటు కూడా నిలవకుండా ఈ బదలీలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అధికారుల స్థానంలో ఆనం బ్రదర్స్ సూచించిన వ్యక్తులు బాధ్యతలు తీసుకొన్నారు. ఇదండీ పోలీసు అధికారుల బదలీ వెనుక రాజకీయం.

దంపతుల ఆత్మహత్య

నెల్లూరు ప్రగతినగర్‌కు చెందిన నాగరాజు, రేణుక దంపతులు 23 తేదీ పెన్నాలో దూకి ఆత్మహత్య చేసుకొన్నారు. కారు డ్రైవర్‌గా పనిచేసే నాగరాజుకు హెచ్‌ఐవి సోకడం వల్ల గత రెండేళ్లుగా మందులు వాడుతున్నాడు. నాగరాజు నుంచి భార్య రేణుకకు కూడా హెచ్‌ఐవి సోకినట్లు వైద్యపరీక్షల్లో నిర్ధారణ కావడం వల్ల జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. తల్లిదండ్రులు మరణించడంతో ఇద్దరు పిల్లలూ అనాధలయ్యారు.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
అయాకట్టు, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

రైతు వేషం కట్టిన వివేకా!

ఎవరైనా ఓపికగా పరిశోధన చేస్తే నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఇప్పటివరకు ఎన్ని వేషాలు వేసింది తెలుస్తుంది. రైతుల రుణమాఫీని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో 23వ తేదీన జరిగిన విజయోత్సవ సభలో వివేకానందరెడ్డి రైతు వేషం కట్టారు. మూడు రంగుల తలపాగా తలకు చుట్టుకొని, చెర్నాకోలు చేతబట్టి, ఎండ్లబండి తోలి సందడి సృష్టించారు.

జర్నలిస్టుల నిరసన

ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కె.శ్రీనివాస్ అక్రమ అరెస్టును నిరసిస్తూ నెల్లూరులోని జర్నలిస్టులు 24వ తేదీ రాత్రి ఆర్టీసి బస్టాండ్ వద్ద అరగంట పాటు రాస్తారోకో చేసారు. 25వ తేదీ గాంధీబొమ్మ వద్ద నోటికి అడ్డంగా నల్ల రిబ్బన్లు, చేతులను తాళ్లతో కట్టుకొని మానవహారంగా నిలబడ్డారు. అనంతరం ప్రదర్శనగా ట్రంకురోడ్డు, విఆర్‌సి, జడ్పీ ఆఫీసుల మీదుగా కలక్టరేట్‌కు చేరారు. జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన జర్నలిస్టులను వుద్దేశించి ఎపియుడబ్ల్యుజెఎఫ్ నాయకులు మధు, రహీం, ఎపియుడబ్ల్యుజె నాయకుడు రాజశేఖర్, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌ఛార్జ్ షఫీ మాట్లాడారు. అనంతరం ఆంధ్రజ్యోతి ఎడిటర్‌ను తక్షణం విడుదల చేయాలంటూ కలెక్టరేట్ పరిపాలనాధికారికి వినతి పత్రం సమర్పించారు. అక్రమ కేసులు వుపసంహరించే వరకు ప్రభుత్వ కార్యక్రమాలకు నల్ల బ్యాడ్జీలతో హాజరవ్వాలని, సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఘెరావ్ చేయాలని జర్నలిస్టు సంఘాల నేతలు తీర్మానించారు.

విద్యావాలంటీర్ల ధర్నా

తమకు ఇస్తున్న గౌరవ వేతనం పెంచాలని, అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ 24వ తేదీ విద్యావాలంటీర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా గత పదేళ్లుగా రెండు వేల మంది విద్యావాలంటీర్లుగా పనిచేస్తున్నారు. విద్యావాలంటీర్లకు 3,500 రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తామన్న ముఖ్యమంత్రి హామీ కార్యరూపం దాల్చలేదని విద్యావాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేసారు.

నెల్లూరుకు రోజా

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఏర్పాటుచేసిన మద్యం బెల్టుషాపులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ 28వ తేదీ కలెక్టరేట్ ఎదుట జిల్లా తెలుగు మహిళా విభాగం ధర్నా చేస్తుంది. ఈ కార్యక్రమానికి తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సినీనటి రోజా ముఖ్య అతిథిగా హాజరవుతుంది.

గౌడ్ తప్పుచేశాడు!

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకునిగా వుండిన టి.దేవేంద్రగౌడ్ పార్టీని వీడినంత మాత్రాన కలిగే నష్టం, కష్టం ఏమీ లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇరవైఏళ్ల పాటు పార్టీలో వుండిన ఆయన్ను జిల్లా పరిషత్ ఛైర్మన్, హోమ్, రెవిన్యూ మంత్రిగా చేసిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అన్నిరకాలుగా అధికారాన్ని అనుభవించిన ఆయన పార్టీని కష్టం కాలంలో వీడి తప్పు చేశారని చంద్రమోహన్‌రెడ్డి వాపోయారు.

అదిగో... విమానాశ్రయం!

అప్పుడప్పుడు వెలువడే నెల్లూరు విమానాశ్రయ ఏర్పాటు ప్రకటన రియల్ ఎస్టేట్ వ్యాపారుల పంట పండించిందనాలి. గతంలో కొత్తూరు, మనుబోలు, సర్వేపల్లి దగ్గర విమానాశ్రయం ఏర్పాటు చేస్తారని ప్రచారం జరగడంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాగా సంపాదించుకొన్నారు. మొత్తం మీద వరకు విమానాశ్రయం ఎక్కడనే చర్చకు తెరదించుతూ అల్లూరు – కోవూరుల మధ్య దీన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి పనబాక లక్ష్మి 23వ తేదీ నెల్లూరులో జరిగిన కిసాన్ ర్యాలీలో ప్రకటించారు. వాస్తవానికి విమానాశ్రయానికి చూసిన భూమి కోవూరు నియోజకవర్గ పరిధిలోని రేగడిచెలిక గ్రామ పరిసరప్రాంతాలు. ఈ భూమికి అల్లూరుకు చాలా దూరముంది. ఐదవ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కనే విమానాశ్రమం ఏర్పాటుకు భూమిని ఖరారు చేసారంటున్నారు. ఈ వైపున కావాల్సినన్ని భూములున్నాయి.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190
జీవిత చందా రూ.1000లు
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు

అల్లూరులో విధ్వంసం

పంటల అల్లూరుగా పేరుగాంచిన అల్లూరు గ్రామం సాధించిన ప్రగతి శూన్యం. అల్లూరీయులు విష్ణు, రేబాల దశరథరామిరెడ్డి ఎమ్మెల్యేలైనా వీరు చేసిన అభివృద్ధి నామ్‌కే వాస్తేననవచ్చు. ఈ దశలో గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు విస్తృతపర్చాలనే సాకుతో ఊరు మొదట్లో నుంచి ఇస్కపల్లి రోడ్డు వరకు ఇళ్లు, దుకాణాలను జెసిబిలతో ధ్వంసం చేస్తున్నారు. అల్లూరును ఈ విధంగా చూడాల్సిరావడంతో అల్లూరీయుల కడుపు మండిపోతుంది. రోడ్లు విస్తృత పర్చాల్సినంత ట్రాఫిక్ అల్లూరు రోడ్లపై ఎక్కడుందని ఈ విధ్వంసం?

రాజ్యాధికారమే లక్ష్యం!

బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలను కలుపుకొని రాజ్యాధికారం చేజిక్కించుకోవడమే లక్ష్యమని మన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేసారు. 23వ తేదీ నెల్లూరు వచ్చిన ఆయన టౌన్‌హాల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. రాజ్యాధికారమే లక్ష్యంగా మన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు. మన పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలకోటేశ్వరరావు బృందం ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు నగరంలో ఆ పార్టీ నేతృత్వంలో పెద్ద ప్రదర్శన జరిగింది.

అభివృద్ధి పనులు వెంటనే చేపట్టండి.

పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా నిర్దేశించిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశించారు. జడ్పీ సిఇఓ ఛాంబర్‌లో పంచాయితీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ వివిధ పథకాల క్రింద నిర్దేశించిన పనులు పెండింగ్‌లో వున్నాయి. దాదాపు 1.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు నిలిచిపోయి పెండింగ్‌లో వున్నాయని వాటిపై ప్రత్యేకదృష్టి సారించి పూర్తి చేసేలా సత్వరచర్యలు తీసుకోవాలన్నారు. 2007 సంవత్సరానికి ముందు మంజూరైన పనులను రద్దు చేసి 2007-08 సంవత్సరంలో మంజూరైన పనులు గ్రౌండింగ్ చేసి జూలై నెలాఖరుకల్లా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సిఇఓ వెంకటసుబ్బారెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఇఇ కృష్ణారెడ్డి, పలువురు పంచాయితీరాజ్ ఇఇలు పాల్గొన్నారు.

పైరసి సిడీల స్వాధీనం

జల్సా, పాండురంగడు, దశావతారం పైరసి సిడీలు ఇబ్బడి ముబ్బడిగా నెల్లూరులో దొరుకుతుండడంతో పవన్ కళ్యాణ్, బాలకృష్ణ అభిమానుల కడుపు మండించింది. వారు పోలీసులకు సమాచారమివ్వడంతో నగర సిఐ వీరాంజనేయరెడ్డి ఆనం వారి వీధి, నర్తకి సెంటర్లలోని సిడిలమ్మే షాపులపై దాడులు చేసి కొత్త సినిమా సిడిలు స్వాధీనం చేసుకొన్నారు.

ఎరువులు, విత్తనాల కొరతే వుండకూడదు!

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు ఆదేశించారు. తన జిల్లా పర్యటనను పురస్కరించుకొని జడ్పీ మీటింగ్ హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సీజన్‌కు 2500 టన్నుల సూపర్‌ఫాస్ఫేట్, 2500 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, ఐదు వేల టన్నుల డిఎపి అవసరమన్నారు. వీటిని వీలైనంత త్వరలో జిల్లాకు చేరేలా వ్యవసాయ మంత్రిత్వశాఖతో మాట్లాడి సరఫరా అయ్యేలా చూస్తానన్నారు. తహశీల్దార్లు, ఎమ్పీడిఓలు మండలాలలో తరచూ ఎరువుల గోడౌన్లను తనిఖీ చేయాలని, ఎక్కడ ఏ పొరపాటు జరిగినా అందుకు డీలర్లను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్కూల్స్ మరియు కాలేజీల
యూనిఫాం
మిల్లు ధరలపై 10% డిస్కౌంటు
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు, ఫోన్: 2309199

కలకలం సృష్టించిన దేవేంద్రగౌడ్!

దేవేంద్రగౌడ్ పార్టీ నిష్క్రమణ తెలుగుదేశం పార్టీలో తీవ్రమైన ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఒక విధమైన నిర్వేద పూరిత వాతావరణం నెలకొంటున్నది. తెలుగుదేశం పార్టీలో దేవేంద్రగౌడ్‌ది ద్వితీయ నాయకత్వ శ్రేణి. పార్టీకి సంబంధించిన ఏ అంశం మీద అయినా ఆయనతో సంప్రదించకుండా నిర్ణయం తీసుకునేవాడు కాదు చంద్రబాబు నాయుడు. పార్టీలో ఆయనంటే గిట్టని వారు, ఆయన పోకడ నచ్చని వారు చాలా మందే వున్నా వారిని పక్కనపెట్టి దేవేంద్రగౌడ్‌కు గౌరవం ఇచ్చేవాడు చంద్రబాబు. తెలంగాణా మీద ప్రత్యేక కమిటీ వేయడం కూడా దేవేంద్ర గౌడ్ కోరిక మీదనే కావడం గమనార్హం. అయితే అదే కమిటీలో తన మాటకు విలువ ఇవ్వడం లేదని; తనంటే గిట్టని తలసాని శ్రీనివాసయాదవ్ వంటి వారు చేసే చిల్లర మల్లర ప్రకటనలను చంద్రబాబు నివారించడం లేదని కారణం చూపుతూ పార్టీ వదలి వెళ్లిపోయాడు దేవేంద్రగౌడ్.

రాష్ట్రంలో రాజకీయ వాదులం దరిలోకి, ఒక్క వైఎస్ రాజశేఖరరెడ్డిని మినహాయిస్తే, అత్యంత సంపన్నుడు దేవేంద్రగౌడ్. ఆయనకు వందలాది ఎకరాల భూమి వుంది. ఆయన సంపద వేల కోట్ల స్థాయిలో వుంటుందని అంచనా. రంగారెడ్డి జిప చైర్మన్ కాక మునుపు దేవేంద్రగౌడ్ తెలంగాణా జిల్లాలో అతి పెద్ద కల్లు సిండికేట్‌కు అధిపతి. ఆ తర్వాత ఆయన ఆ వ్యాపారం మాని వేసినా, ఆ సిండికేట్ సభ్యులైన గౌడ్ కులస్తులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి తన సహాయ సహకారాలు అందించాడు. వారందరూ ఇవ్వుడు ఆయన వక్కన నిలబడుతున్నారు. కొత్తపార్టీ ఏర్పాటుకు అవసరమైన నిధుల సేకరణ వారికి చిటికెలో పని. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు మీద మక్కువ వుండి, తెలుగుదేశం సభ్యులుగా పార్టీ విధానాలను ధిక్కరించలేక మౌనంగా వుంటూ వచ్చిన పలువురు టిడిపి నేతలు ఇవ్వుడు దేవేంద్ర గౌడ్‌తో మంతనాలు జరుపుతున్నారు. చెన్నమనేని రాజేశ్వరరావు వంటి కురువృద్ధుడు కూడా ఈ వరిణామాల తర్వాత రాజకీయ గందరగోళానికి గురి కావడం గమనార్హం.

మరొకపక్క టిడిపిలోని కడియం శ్రీహరి వంటి వారికి టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గాలం వేస్తున్నారు. తెలంగాణా ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని కెసిఆర్ చేసిన ప్రకటన కడియం శ్రీహరిని ప్రలోభ పెడుతున్నది.

ఇదిట్లా వుంటే, రాష్ట్ర చరిత్రలో ఒక విసి నాయకుడి నేతృత్వంలో ఏర్పడ బోయే మొట్టమొదటి పార్టీగా దేవేంద్ర గౌడ్‌కు ప్రజల నుంచి అనూహిత మద్దతు లభిస్తున్నది. తెలంగాణా కావాలనే కోరిక వుండి, కెసిఆర్ ధోరణితో విసిగిపోయిన తెలంగాణా విద్యావంతుల వేదిక, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘం వంటి సంస్థలన్నీ దేవేంద్రగౌడ్‌ను సమీపిస్తున్నాయి.

కొరవ 14వ పేజీలో

మేయర్‌కు హైకోర్టు బాసట...

వివేకాకు ఊహించని ఎదురుదెబ్బ!

నెల్లూరు మేయర్ పులిమి శైలజకు హైకోర్టు నుంచి రక్షణ లభించింది. తనను పదవి నుంచి తొలగించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకుండా నిలువరించాలని; ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మునిసిపల్ కార్పొరేషన్



హతవిధీ- ఏమిటిది?

మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను పదవుల నుంచి తొలగించే అధికారాన్ని ప్రభుత్వానికి కల్పిస్తున్న మునిసిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 679బిని రద్దు చేయాలని కోరుతూ మేయర్ పులిమి శైలజ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. దీనిపై మొదటగా 20తేది విచారణ జరిగింది. తమపై చేసిన ఆరోపణలకు కౌంటర్ రూపంలో సమాధానం ఇవ్వడానికి వ్యవధి ఇవ్వాలని ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సి.వి.మోహన్ రెడ్డి కోరడంతో, 24తేదికి వాయిదా వేశారు. ఆ రోజు అడ్వకేట్ జనరల్ కౌంటర్ దాఖలు చేయడంతో పాటు, తన వాదన కూడా విన్పించారు. మేయర్ తరపున ప్రసిద్ధ సీనియర్ న్యాయవాది ఎస్.రామచంద్రరావు గారు చాలా పదునైన వాదన విన్పించారు. 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిని ఈ సెక్షన్ 679బి నిర్వీర్యం చేస్తున్నదని; ప్రజాస్వామ్యయుతంగా గెలిచిన ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం తన ఇష్టానుసారం తొలగించడం రాజ్యాంగబద్ధం కాదని రామచంద్రరావు గారు వాదించారు.

మరొకప్రక్క మేయర్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసును కూడా తప్పు పట్టారాయన. ప్రభుత్వం మేయర్‌ను తొలగించాలన్న నిర్ణయాన్ని తీసుకుని, నామ మాత్రంగా షోకాజ్ నోటీసు జారీ చేశారని; ఈ షోకాజ్ నోటీసులో మేయర్ మీద చేసిన ఆరోపణలన్నీ నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి, కార్పొరేటర్లు చాట్ల నరసింహారావు, మద్దా షాలిని ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నవి మాత్రమే కావడం గమనార్హమని; ఇంత కీలకమైన విషయంలో ప్రభుత్వం తన స్వయం మేధస్సును ఉపయోగించకుండా, ఎవరో ఇచ్చిన ఫిర్యాదులనే మేయర్ తొలగింపుకు ఆధారాలుగా తీసుకున్నారని; పైపెచ్చు నెల్లూరు మేయర్ పులిమి శైలజ పట్ల ఎమ్మెల్యే వివేకానందరెడ్డి



నెల్లూరు మహిళలదే ఈ విజయం.

పలుసార్లు అభ్యంతరకరమైన పత్రికా ప్రకటనలు చేశారని; ఆమెను కుక్కతో పోలుస్తూ కనకపు సింహాసనం ఎక్కించానని నిందించారని; మేయర్‌ను తొలగిస్తున్నామని పదే పదే ప్రకటనలు చేశారని; ప్రభుత్వ కార్యక్రమాలలో మేయర్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఎమ్మెల్యే స్నేహితురాలైన భానుశ్రీకి పెద్ద పీట

కొరవ 14వ పేజీలో

ముఖ్యమంత్రి తప్పు చేశాడు!

తన నెత్తిన తాను మట్టి చల్లుకోవడం ఏనుగు లక్షణం. రాష్ట్ర రాజకీయాలలో గజ సమానుడైన వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆ లక్షణం బాగా వంట బట్టింది. ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకుని అరెస్టు విషయంలో ఆయన అనుసరించిన వైఖరి సాధారణ ప్రజలలో కూడా నిరసనలకు దారి తీస్తున్నది. మాదిగ దండోరా నేత మంద కృష్ణమాదిగ బెదరింపులకు భయపడి అరెస్టు చేశాడని ఒక వర్గం ప్రజలు భావిస్తుంటే, తనకు గిట్టని వారిని అణిచి వేయడానికి ఎంత మాత్రం వెనుకాడడని హెచ్చరిక చేయడం కోసమే అరెస్టు జరిపించాడని మరొక వర్గం అభిప్రాయ పడుతున్నది. ఇవి రెండూ ఆయనకు, కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో చెడ్డ పేరు తెచ్చేవే తప్ప, మంచి చేసేవి కాదు. ఎస్సీ అత్యాచార నిరోధ చట్టాన్ని ముఖ్యమంత్రి స్థాయిలోనే రాజకీయ ప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తే దాన్ని మార్గదర్శకత్వంగా భావించి రాష్ట్ర మంతా రాజకీయ వాదులు అదే పోకడ అవలంభిస్తారనే భీతి గ్రామస్థాయి రైతాంగంలో కూడా వ్యక్తం కావడం గుర్తించదగిన అంశం. రేపటి నుంచి ఎస్సీ చట్టం క్రింద కేసులు పెరిగి పోతాయని సాధారణ ప్రజలు సైతం భయపడుతున్నారు. మరొక ప్రక్క మొత్తం పత్రికా రంగం ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మారుతున్నది. ఇంత కాలం ఆయన యుద్ధం పత్రికా యాజమాన్యాలకు పరిమితమై

కొరవ 14వ పేజీలో



నెల్లూలీయుడు టివి9లో విలేఖరిగా పలు ప్రాంతాల్లో పని చేసిన జాఫర్‌బాబు 'ఆపరేషన్ రెడ్‌లైట్' పేరిట వ్రాసిన పుస్తకాన్ని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరిస్తున్న మీడియా ప్రముఖులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, రవిప్రకాష్, ఎం.వి.రమణ, దిలీప్‌రెడ్డి, డోలేంద్రప్రసాద్.

జమీన్‌రైతుతో జీవితానుబంధం

జమీన్‌రైతు తెలుగు వారపత్రిక మరి కొద్ది నెలల్లో 80వ సంవత్సరంలో అడుగిడబోతున్నది. తెలుగు పత్రికా చరిత్రలో ఇదొక సువర్ణ ఘట్టం. ఇంత సుదీర్ఘ కాలం స్వల్ప అంతరాయం కూడా లేకుండా, నిర్విఘ్నంగా నడిచిన తెలుగు పత్రిక మరొకటి లేదు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి ప్రపంచ స్థాయి నేతలు స్థాపించిన పత్రికలే (నేషనల్ హెరాల్డ్) వ్యాపార విషవలయాన్ని చేధించలేక సహజ మరణం చెందుతున్న గడ్డ మీద, ఆశయ బలం తప్ప అంగ, అర్థ బలాలు లేని 'జమీన్‌రైతు' సజీవంగా, సగర్వంగా పత్రికా లోకం చరిత్రలో సమున్నత స్థానం అలంకరించడం ఎంత గొప్ప సంగతో వివరించనవసరం లేదు.

గుండె ఉప్పొంగే ఈ సంతోష సంబరాన్ని, ఈ ఘనత సాధించడానికి ఊతమిచ్చిన పాఠక దేముళ్లతో పంచుకోవాలన్నది మా అభిలాష. దశాబ్దాలుగా తిరుగులేని విశ్వాసంతో, తరిగిపోని అభిమానంతో జమీన్‌రైతును ఆదరిస్తున్న పాఠకులతో జీవిత కాలపు అనుబంధం నెరపాలన్నది మా అభిమతం. అందుకోసం 'జీవిత చందా' ను ప్రవేశపెడుతున్నాము. కేవలం రూ1000లు (వెయ్యి రూపాయలు) చెల్లించి జీవిత కాలం పాటు జమీన్‌రైతు వారపత్రికను స్వీకరించే సౌకర్యం కల్పిస్తున్నాము.

నెల్లూరు జిల్లా జనజీవితంతో జమీన్‌రైతు మమేకత విడదీయరానిది. అత్మకూరులో వున్నా అమెరికాలో వున్నా జమీన్‌రైతు చదవాలని తోరుకొనే వేలాది పాఠకులు ఈ 80వ వార్షికోత్సవ అనుకును స్వీకరించాలని మనవి చేస్తూ, జీవిత కాలం పాటు ఈ అనుబంధం శాశ్వతంగా కొనసాగాలని అభిలషిస్తున్నాము.

చందా చందాదారులు రావాల్సి ఉన్నట్లు మీకు వుంటే 98489 66190 నంబరుకు ఫోన్ చేయండి!

జీవిత చందా :	రూ.1000లు
సంవత్సర చందా	
స్వదేశంలో :	రూ. 200లు
విదేశాలకు :	రూ.1000లు

స్కూలు, కాలేజీ విద్యార్థులకు స్వాగతం

జిల్లాలోని అన్ని స్కూల్స్, కాలేజీల యూనిఫారంలు లభించే ఏకైక షోరూం.
అన్ని ప్రముఖ కంపెనీల యూనిఫారంలు అత్యంత తక్కువ ధరకే లభ్యం.

అన్ని రకాల రెడిమేడ్ చుడీదార్ డ్రస్ మెటీరియల్స్‌పై 10 - 40 % తగ్గింపు

ప్రత్యేక కౌంటర్‌లో స్కూల్ బ్యాగ్స్ అనేక మోడల్స్ అత్యంత తక్కువ ధరకే

S.Kumars B.D. TROVINE Raymond VIMAL MAYUR

365 రోజులు తెరిచే షాపు

చందన బ్రదర్స్ GT రోడ్ నెల్లూరు

Bank Cards Accepted



చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రోత్సాహంతో...

జిల్లా పరిషత్ హైస్కూళ్లలో అద్భుత ఫలితాలు!

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల్లో పిల్లలకు ఏమాత్రం తీసిపోరని వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అద్వితీయమైన



అవార్డుల ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న జడ్పీచైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

ప్రతిభను కనబరుస్తారని చాటి చెప్పేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన కృషి అందరి ప్రశంసలు అందుకొంటున్నది. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎందులోనూ వెనకబడిలేరని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు అమోఘమైన తెలివితేటలను అత్యద్భుత ప్రతిభను కల్గివుంటారనేందుకు ఇటీవలకాలంలో పదవ తరగతి పరీక్షాఫలితాల్లో అత్యధిక మార్కులను సొంతం చేసుకోవడమే నిదర్శనం. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల మేధస్సుకు పదునుపెట్టి వారిలో నిగూఢమైవున్న తెలివితేటలను సమాజానికి తెలియజెప్పేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి చేసిన కృషి అమోఘమైనది. తెలివితేటలుండి ఆర్థిక ఇబ్బందులు, ఇతరత్రా కారణాల వలన ఉన్నత విద్య అభ్యసించేందుకు అవస్థలు పడుతున్న విద్యార్థులెందరినో చూస్తూనే వున్నాం. ఈ సమస్యను అధిగమించి పిల్లలు బాగా చదువుకొనేందుకు గాను గత విద్యా సంవత్సరం గోవర్ధన్‌రెడ్డి తన సొంత డబ్బులు వెచ్చించి నగదు బహుమతులను ప్రవేశపెట్టి జిల్లా చరిత్రలో ఒక నూతన అధ్యయనానికి తెరలేపారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి లక్షరూపాయలు, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి 75 వేలు, తృతీయ స్థానం సాధించిన వారికి 50 వేల రూపాయలను ప్రకటించడం విద్యార్థుల భవితవ్యాన్ని మార్చేందుకు, వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ఒక గొప్ప కార్యక్రమంగా రూపుదిద్దుకొంది. గత ఏడాది నిర్వహించిన విధంగానే ఈ సంవత్సరం పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు పొందిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి 22 తేది నెల్లూరు నగరంలోని అనుమలశెట్టి లక్ష్మణరావు కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. విచిత్రమేమంటే ఈ దఫా పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలను పొందిన విద్యార్థులందరూ బాలికలే కావడం విశేషం. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నడుమ విద్యాకుసుమాలకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తుల మనోభిప్రాయాలను దిగువనిస్తున్నాం. చదవండి.

జడ్పీ స్కూళ్లలో చదివి జిల్లాలో మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి రెండు లక్షల 25వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులు దేశంలో ఎక్కడా ఇవ్వడం లేదు. గత ఏడాది నుంచి మొదలెట్టిన ఈ పరంపరం వల్ల ఈ ఏడాది జడ్పీ స్కూళ్లలో చదివి అత్యధిక మార్కులు తెచ్చుకొన్న వారి సంఖ్య పెరిగింది.



జడ్పీ హైస్కూల్‌లో చదివి జిల్లా ఫస్ట్‌గా వచ్చిన సూర్యరజితకు సత్కారం.

కలెక్టర్ నవుతా!

బాగా చదువుకొని ఐఎఎస్‌కు ఎంపికై కలెక్టర్‌గా ఉద్యోగం చేయాలన్నదే నా జీవిత లక్ష్యం. ఐఎఎస్ సాధించడం ద్వారా దేశంలోని పేద ప్రజలకు ఎంతో సేవ చేసే అవకాశం కల్గుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని మాలాంటి విద్యార్థులకు జడ్పీ చైర్మన్ నగదు



బహుమతులను పెద్ద మొత్తంలో ప్రకటించడం వల్ల ఎంతో మేలు కల్గుతున్నది. ప్రజ్వలిక పథకం పలువురు విద్యార్థులకు కార్పొరేట్ సంస్థల్లో చదివే అవకాశం కల్పించింది.

వరప్రసూన,
75వేల రూపాయల పురస్కార గ్రహీత.

ప్రశంసనీయం!

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి, వారిని చైతన్యపరచేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయం. జాతీయస్థాయిలో మరెక్కడా లేని విధంగా సొంత నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల విద్యా



ర్థులకు నగదు బహుమతులను అందజేయడం హర్షదాయకం. దీనివల్ల విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు ఆపివేసే సమస్యలు ఎదురు కావు. ఎందరికో స్ఫూర్తినిచ్చిన వారు గోవర్ధన్‌రెడ్డి. భవిష్యత్తులోనూ ఇదే పద్ధతి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను.

ఎం. రవిచంద్ర,
చిత్తూరు జిల్లా కలెక్టర్.

విద్యకు ఎనలేని ప్రాధాన్యత

జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నా చదువే అన్నిటికీ మూలం. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది. విద్యార్థి దశలో కీలకమైనది పదవతరగతి, ఇంటర్మీడియట్. మొదటి అడుగే లక్ష్య సాధన దిశగా విద్యార్థులు వేసినట్లయితే వెనుతిరిగి చూడబల్లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో పలువురు ప్రతిభావంతులైన విద్యార్థులు వున్నారు. వారిని గుర్తించి



ప్రోత్సహించినట్లయితే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారు. దాని కోసమే గత ఏడాది నుంచి సొంత నిధులతో ఈ నగదు పురస్కారాలు అందిస్తున్నాను. విద్యార్థుల కోసం వారి ఉన్నతికి లక్షలు వెచ్చించడానికి వెనుకాడేది లేదు. చిన్నారులు ఆశలనే లక్ష్యాలుగా చేసుకొని ముందుకు వెళ్లాలి. ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నదే నా ఆశయం.

కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌నవుతా!

ట్రిపుల్ ఐఐటిలో ఇంజనీరింగ్ చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నాదే నా ఆశయం. జిల్లా పరిషత్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి గారు మాలాంటి విద్యార్థుల కోసం నగదు అవార్డులను అందజేయడం ప్రోత్సాహాన్ని కల్గిస్తుంది. ప్రతి



విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవినట్లయితే అనుకొన్న లక్ష్యాలను చేరుకోగలరు. నాలాంటి ఎందరో విద్యార్థులకు చైర్మన్ ఇచ్చిన అవార్డులు ఎంతో ఉత్తేజాన్ని ఆనందాన్ని కల్గించాయి.

సూర్య రజిత,
లక్ష రూపాయల పురస్కార గ్రహీత.

రవిచంద్ర వేసిన పునాదే!

నెల్లూరు జిల్లాలో మొదలైన ప్రజ్వలిక కార్యక్రమం కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో అమలవుతున్నదంటే గత కలెక్టర్ రవిచంద్ర చేసిన కృషే కారణం. పేద విద్యార్థులకు ఇది ఒక వరమైంది. పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన



విద్యార్థులకు పెద్ద ఎత్తున నగదు బహుమతిని అందజేయడం జిల్లా పరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డికే సాధ్యమైంది. సొంతంగా డబ్బుని వెచ్చించి విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని గత ఏడాది నుంచి నిర్వహిస్తున్న గోవర్ధన్‌రెడ్డి అభినందనీయుడు.

విఠపు బాలసుబ్రహ్మణ్యం,
ఎమ్మెల్సీ.



పదవీ విరమణ శుభాకాంక్షలు

వృత్తే దైవంగా నమ్మి ఉపాధ్యాయుడుగా, హెడ్మాస్టరుగా కొన్ని వేల మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిన మా తండ్రి శ్రీ చాకచర్ల శ్రీనివాసులు నాయుడు గారు తేది 30-06-08 పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారి శేష జీవితం ఆనందంగా గడపాలని కోరుకొంటూ...

శ్రీ చాకచర్ల శ్రీనివాసులు నాయుడు - విజయలక్ష్మి
B.A., M.Ed.
హెడ్మాస్టర్, మున్సిపల్ స్కూల్ (ఇందిరానగర్) కావలి.

కుమారుడు - చాకచర్ల సుధీర్‌బాబు
కుమార్తెలు - అల్లుళ్లు
సురేఖ - బెన్న మోహనరావు
సుకన్య - జలదంకి యలమందరావు

మనుమలు - మనుమరాళ్లు : కావ్య, హేమంత్, కుష్వంత్, కృష్ణసౌమ్య, చైతన్య, అనిల్



నెల్లూరు పురవీధుల్లో ఏడుకొండలన్నామి చైతన్య రథం సందడి.

మూగజీవాల రోదన

న్యాయస్థానం ఆదేశించినా రెవిన్యూ అధికారులు ఆ ఆదేశాలను అమలులో పెట్టక పోవడంతో మూగజీవాలు దాహార్తితో అల్లాడాల్సిన పరిస్థితి తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాళెంలో చోటు చేసుకొంది. పాపిరెడ్డిపాళెం పంచాయితి సర్వే నెంబరు 841లో 1.64 ఎకరాల విస్తీర్ణం కల్గిన

పాపిరెడ్డిపాళెం దొరువు దురాక్రమణతో...

దొరువు వుంది. పాపిరెడ్డిపాళెం, చిన్న చెరుకూరు, రావూరివారి కండ్రిగ, రూరల్ మండలంలోని వావిలేటిపాడు గ్రామాల పశువులు దాహార్తి తీర్చుకొనేందుకు ఈ దొరువును అనాదిగా వినియోగించుకొంటున్నాయి. పోరంబోకు దొరవు కావడంతో భూబకాసురుల కన్ను దీనిపై పడి సొంతానికి వాడుకోను ఆక్రమించుకోవడంతో పాపం మూగజీవులు నీటి కోసం రోదిస్తున్నాయి. పశువుల ఆక్రందన చూసి

తొరవ 14వ పేజీలో

పరిహారంలో వివక్షత

కృష్ణపట్నం పోర్టు అభివృద్ధిలో భాగంగా సేకరించిన భూములకు సమానంగా నష్ట పరిహారం చెల్లించాలంటూ ఎసీసీ నిరుద్యోగులు ఏకంగా తహశీల్దార్ కార్యాలయం ముందు ఆర్ధనగ్న ప్రదర్శనకు దిగారు. 1989 సంవత్సరంలో మండలంలోని నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం ఒక్క హెక్టారు

కృష్ణాపట్నంలో నిరుద్యోగుల ధర్నా

చొప్పున సాగుభూమిని అందజేసింది. ఈ భూమి లబ్ధిదారులకు కాకినాడ మత్స్యశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. అనంతరం తమకు కేటాయించిన భూములలో వీరు రొయ్యలసాగు చేపట్టారు. ప్రకృతి వైపరీత్యాలు ఇతరత్రా కారణాల వల్ల రొయ్యలసాగు అంతంత మాత్రంగా వుండేది. కృష్ణపట్నం పోర్టు రాకతో పోర్టు యాజమాన్యం ఈ భూములన్నింటినీ స్వాధీనం చేసుకొంది. ఈ భూములకు ప్రకటించిన

తొరవ 14వ పేజీలో

బుచ్చి డీలర్లు మహా ముదుర్లు!

జిల్లాలో రేషన్‌షాపు డీలర్లు చేస్తున్న మోసాలకు అంతే లేకుండా పోతుంది. మరీ ముఖ్యంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేషన్ షాపు డీలర్లయితే మహా మాయగాళ్లయ్యారు. కొలతల్లో తేడాలు, రేషన్‌షాపుల నుంచి బియ్యాన్ని నల్లబజారుకి తరలించడం, కిరోసిన్‌ను బ్లాక్‌లో అమ్మడం లాంటి పనుల్లో చేయి తిరిగిన కంత్రీల్లా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమాలు చాలవన్నట్లు క్రొత్తగా తెల్లకార్డులు దగ్గరుంచుకొని బరితెగించి మరీ అక్రమార్జనకు పూనుకొంటున్నారంటే డీలర్లు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. మండలంలో పాతవి, క్రొత్త తెల్లకార్డులు 17వేలకు పైగా వున్నాయి. వీటిలో పాతవి 15వేలు కాగా, ఇటీవల కాలంలో క్రొత్తగా జారీ చేసిన కార్డులు ఐదువేల దాకా వున్నాయి. క్రొత్తగా

చేతిలో రెండువేల తెల్లకార్డులు

ఇచ్చిన కార్డుల్లో రెండు వేలకు పైగా కార్డులు బుచ్చి పట్టణంతోపాటు మండలంలోని ఇతర రేషన్ డీలర్ల వద్ద వున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల ఎంపికలో ఈ బండారం బట్టబయలైంది. మండల కార్యాలయం నుంచి తెల్లరేషన్ కార్డు కల్గిన లబ్ధిదారులకు నేరుగా ఆరోగ్యశ్రీ కార్డులు విఆర్ఓల ద్వారా అందజేశారు. అప్పటి వరకు తెల్లకార్డు తమ పేరుతో వున్నట్లు తెలియని వారికి ఆరోగ్యశ్రీ కార్డులు రావడంతో వారంతా ఒక్కసారిగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ పేర్లతో వున్న తెల్ల కార్డులు ఇప్పించాలని కోరడంతో తహశీల్దార్ నోటమాట రాలేదు. రెండు వేల కార్డులకుగాను 20 కిలోల చొప్పున నెలకి 40 వేల కిలోల బియ్యం, ఆరు వేల లీటర్ల కిరో

తొరవ 14వ పేజీలో



జమాతే ఇస్లామి హింద్ నెల్లూరు శాఖ నేతృత్వంలో జరుగనున్న విద్యా జాగృతి వుద్యమం తాలుకు పోస్టర్లు ప్రదర్శిస్తున్న ఆ సంఘం నాయకులు మహమ్మద్ షాబుద్దీన్, మహమ్మద్ రషీద్ తదితరులు.



15 ఏళ్లుగా నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేస్తున్న పందిళ్లపల్లి అరుణమ్మను సన్మానిస్తున్న నవలాకులతోటలోని అంబేద్కర్ నగర్ మహిళలు.

అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

జిల్లాలో పలు కార్యాలయాలకు సొంత భవనాలు వున్నా మంత్రి నియోజకవర్గమైన వెంకటగిరిలో మాత్రం ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. పట్టణంలోని నీటి పారుదల శాఖ కార్యాలయం అద్దె భవనాల్లో వుండటం వల్ల ఏటా యాభైవేల రూపాయలకు పైగా అద్దె రూపంలో ప్రజాధనం వృధా అవుతున్నా సొంత భవనాలు ఏర్పాటు చేయించాలన్న ధ్యాస లేకుండా పోయింది ప్రజా ప్రతినిధుల్లో. 1992లో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కృషితో ఊట చెరువుల విభాగానికి చెందిన డివిజన్ కార్యాలయం వచ్చింది. ఆయన ఎమ్మెల్యేగా వున్న కాలంలో సొంత భవనాల

వెంకటగిరి ఘనతిది

ఏర్పాటుకు ప్రయత్నించినా ఆ తర్వాత ఎవరూ దాని గురించి పట్టించుకోలేదు. పట్టణంలోనే వున్న రెగ్యులర్ సబ్‌డివిజన్ కార్యాలయం గత రెండున్నర దశాబ్దాలుగా అద్దె భవనంలోనే నడుస్తుంది. ఇక్కడ తెలుగుగంగ కార్యాలయం సముదాయం వుంది. నీటి పారుదల శాఖకు చెందిన భవనాల్లో కొన్ని గదులు నిరుపయోగంగా

తొరవ 14వ పేజీలో

ముత్తుకూరు మత్స్యకారుల కష్టాలు

కృష్ణాపట్నం పోర్టు రాకతో రోజు రోజుకు ముత్తుకూరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఊహించనంత అభివృద్ధి జరగడం, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రెక్కలు వచ్చి కోట్లలో వ్యాపారం జరుగుతుంటే, మత్స్యకారులు మాత్రం తమకు జీవన భృతి కల్పించాలంటూ అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. వీరి గోడు ఎవరూ పట్టించుకోక పోవడంతో మత్స్యకారులు నిరసనకు పూనుకొన్నారు. పోర్టు అభివృద్ధిలో భాగంగా గత ఆరు నెలల నుంచి సముద్రంలో చేపల వేట చేయడానికి వీలు లేకుండా పోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని తోటపల్లి గూడూరు మండలం కోడూరు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణాపట్నం మత్స్యకారులకు అందించే విధంగానే తమకూ తగిన రీతిలో పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. సముద్రం మీద ఆధారపడి రెండు వేల కుటుంబాలు జీవిస్తున్నాయని తమ గోడును పోర్టు అధికార్లకు, జిల్లా కలెక్టర్‌కు, ఎమ్మెల్యే



రైతు రుణాల మాఫీని పురస్కరించుకొని నెల్లూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో మంత్రులు, ఎమ్మెల్యేలు.

పోర్టు పనుల వల్ల వేట సాగడం లేదు!

తొరవ 14వ పేజీలో

బాలికోన్నత పాఠశాలలకు మంగళం



రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ఈ సంవత్సరం నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని, సిబిఎస్‌ఇ సిలబస్‌ను ప్రవేశ పెట్టాలని భావించిందో ఏమో? దీనివల్ల అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులకు తిప్పలు వచ్చివడ్డాయి. రెండు కిలో మీటర్ల దూరంలో వుండే ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దుచేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కలపడం వల్ల విద్యార్థుల సంఖ్య అనూహితంగా పెరగడంతోపాటు, సౌకర్యాల లేమితో నానా అగచాట్లు పడుతున్న విద్యార్థులకు మరో చిక్కొచ్చి పడింది. గతంలో బాల బాలికలకు ప్రత్యేకంగా కొన్ని పాఠశాలలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వుండేవి. వీటిలో చదువు చెప్పేందుకు మహిళా ఉపాధ్యాయులను మాత్రమే నియమిస్తారు. ఒకవేళ పురుష ఉపాధ్యాయులను వేసినా యాభై సంవత్సరాల వయసు పైబడిన వారిని మాత్రమే నియమించాలన్న నిబంధన ఒకటి వుంది. సిబిఎస్‌ఇ సిలబస్, ఇంగ్లీష్ మీడియం ప్రవేశం వల్ల పెరిగిన స్కూళ్ల విలీనం వల్ల బాలురలను బాలికోన్నత పాఠశాలల్లో చేర్పించాల్సి రావడం, మహిళా ఉపాధ్యాయులతోపాటు, పురుషులు విద్యా బోధనకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ స్కూళ్లకే రావడంతో గందరగోళం నెలకొనింది. దీనివల్ల అంతంత మాత్రంగానే వున్న పాఠశాలలు మరింతగా అధ్వాన్నంగా తయారౌతున్నాయని విద్యార్థుల తల్లి దండ్రులు వాపోతున్నారు. మొత్తం మీద బాలికోన్నత పాఠశాలలు పేరుకు మాత్రమే బాలికలకు; ప్రస్తుతమవి కో ఎడ్యూకేషన్ స్కూళ్లని చెప్పకతప్పదు.

ఇంగ్లీషు మీడియం తెచ్చిన తంటా!



టి నెల్లూరు అర్బన్ బులియన్ మర్చంట్స్ & పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ నేతృత్వంలో జరిగిన ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎస్వీ రుల్లారెడ్డి.

బదలీల కౌన్సిలింగ్‌లో గందరగోళం

మార్గదర్శక సూత్రాలను పాతరేశారు.

జిల్లావ్యాప్తంగా ఇటీవల వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న వుద్యోగులకు బదలీల కౌన్సిలింగ్ జరిగింది. ఈ కౌన్సిలింగ్‌లో ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను అధికారులు పరిగణలోనికి తీసుకోలేదు. డబ్బు, రాజకీయ జోక్యానిది పైచేయి అవడంతో ఏళ్ల తరబడి ఒకే కార్యాలయంలో తిష్టవేసి వున్న వుద్యోగులకు మేలు జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐదేళ్లకు పైబడి ఒకేచోట పనిచేస్తున్న వారిని కౌన్సిలింగ్ ద్వారా ఇతర ప్రాంతాలకు బదలీ చేయాలి. అధికారులకు అనుకూలంగా మెలిగే వారిని మినహాయించి గిట్టని వారిని ఇష్టానుసారంగా బదలీ చేసారనే విమర్శలున్నాయి. ఇటీవల అటవీశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, నీటిపారుదల శాఖలతో పాటు రెవిన్యూ ఉద్యోగుల బదలీ కౌన్సిలింగ్ జరిగింది. కొన్ని శాఖల్లో సీనియర్లకు ప్రాధాన్యమివ్వకుండా జూనియర్లకు ప్రాధాన్యమివ్వడం, మరికొన్ని చోట్ల సీనియర్లను కదలించకుండా జూనియర్లనే బదలీ చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకొన్నాయి. నీటిపారుదల శాఖలో ఒక సూపరింటెండెంట్ గత 20 ఏళ్లుగా నెల్లూరు నగరంలోనే పని చేస్తున్నాడు. బదలీలు జరిగిన కౌన్సిలింగ్ జాబితాలో ఇతని పేరు వున్నా ఎందుకు అధికారులు బదలీ చేయలేకపోయారన్నది చెప్పబనిలేదనుకొంటాం. యూనియన్ నాయకుల సిఫార్సు ఉత్తరాలు పరిగణలోనికి తీసుకోవడంతో వీటిని అమ్ముకొని సొమ్ము చేసుకొన్న ప్రబుద్ధులున్నారు. కౌన్సిలింగ్‌లో తాముకోరుకొన్న ప్రాంతానికి కాకుండా అధికారులు వెళ్లమన్న చోటికి వెళ్లాల్సి వస్తుందని పలువురు ఉద్యోగులు వాపోయారు.

నగరపాలక సంస్థ కార్యాలయము నెల్లూరు

పదోన్నతులు ఎప్పటికి?

నెల్లూరు కార్పొరేషన్‌లో పనిచేసే వుద్యోగులకు పదోన్నతులు లభించడం లేదు. పాలకవర్గం నిత్య రాజకీయ పోరాటాలతో పరిపాలనాపరంగా ఇబ్బందులు ఏర్పడడం వంటి అంశాలు నగర పాలక సంస్థలో పని చేస్తున్న వుద్యోగులపాలిట శాపంగా మారాయి. నగర పాలక సంస్థలో ఎంతమంది వుద్యోగులు పనిచేస్తున్నారు; వీరి విధులేమిటి? పదోన్నతికి అర్హులెంతమంది అన్న సమాచారం అధికారుల వద్ద లేదు. వాటర్ వర్క్స్, శానిటరీ ఇంజనీరింగ్ విభాగం, స్కూళ్లు, పరిపాలనా విభాగలలో పనిచేస్తున్న వందల మంది వుద్యోగులకు ఇంత అన్యాయం జరుగుతున్నా పట్టించుకొనే రాజకీయనాయకులు, కమీషనర్, వుద్యోగ సంఘ నేతలు లేరనడం నిజం. నగరపాలక సంస్థలో ఏ పాలకవర్గం ఏర్పడినా, కమీషనర్లు మారినా ఏ ఒక్కరు వుద్యోగులపై దృష్టి కేంద్రీకరించడం లేదు. పదవీ విరమణ నాటికైనా పదోన్నతి లభిస్తుందా అనే సందేహంలో పలువురు ఉద్యోగులున్నారు. రాజకీయనేతల జోక్యం మితిమీరడం వల్ల ప్రమోషన్లు లేకుండా పోయాయన్నది కొందరు ఉద్యోగుల ఆవేదన. కార్పొరేషన్‌లో కొంత మంది డాక్టర్లు పీటిలో కాపురాలు వున్నారు. బదలీ అయిన డాక్టర్ల స్థానంలో కొత్తగా వచ్చినవాళ్లు ఎవరూ చేరకపోయే సరికి ఈ క్వార్టర్ల చుట్టూ పొదలు పెరిగిపోయాయి. పేకాట ఆడేవాళ్లు, వ్యభిచరించే వారికి అనువుగా మారినా పట్టించుకోక పోవడంతో క్వార్టర్ల ద్వారబంధాలు, కిటికీలను కూడా ఎత్తుకెళ్లి పోయారు. ప్రజల సొత్తును ఈ విధంగా అన్యాక్రాంతం అయ్యేందుకు బాధ్యులైన వారిపై కేంద్ర కార్మికశాఖ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదంటారా?

కార్పొరేషన్ ఉద్యోగుల గోడు పట్టదా?

తరువ 14వ పేజీలో

ఇఎస్ఐ క్వార్టర్లు నిరుపయోగం



నెల్లూరు పొదలకూరు రోడ్డులోని కార్మిక భీమా ఆసుపత్రి వైద్యుల కోసం నిర్మించిన క్వార్టర్లు నిరుపయోగమయ్యాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన భవనాలు ప్రస్తుతం చీకటి కార్యకలాపాలకు నిలయంగా మారాయి. జిల్లాలో వందలాది ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తుండగా వున్న వాటిని ఈవిధంగా నిరుపయోగంగా వదిలేయడం విమర్శలకు తావిస్తుంది. పొదలకూరురోడ్డులోని కార్మిక భీమా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ల కోసం చాలా విశాలమైన భవనాలు నిర్మించారు. కొత్తలో కొంత మంది డాక్టర్లు వీటిలో కాపురాలు వున్నారు. బదలీ అయిన డాక్టర్ల

కుంభకర్ణ నిద్రలో కార్మిక శాఖ



కుసుమ సుకుమారమైన చర్మ సౌందర్యానికి టీట్రీ ఆయిల్

సౌందర్య పోషణ గురించి ఎన్ని సార్లు చర్చించుకొన్నా కొత్త విషయాలు తెలుస్తూనే వుంటాయి. ప్రపంచంలో ప్రతిఒక్కరూ సౌందర్య పోషణకు రకరకాల క్రీములు, చిట్కాలు పాటిస్తూనే వుంటారు. అనాదిగా అందానికి మెరుగులు దిద్దుకొనేందుకు, రూపలావణ్యాన్ని మరింతగా మెరుగు పర్చుకోను అందరూ వివిధ ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. అందచందాలనేవి స్త్రీ, పురుష బేధం లేకుండా ప్రతిఒక్కరూ ఎవరికివారు సౌందర్యాన్ని ద్విగిడీకృతం చేసుకొనేందుకు ఎంతగా ప్రయత్నిస్తున్నారు అనే దానికి ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న బ్యూటీ పార్లర్‌లను చూస్తే చాలు. అందం దేవుడిచ్చిన వరం. ఆ అందాన్ని పదిలంగా కాపాడుకోవడం అనేది నేడు ఫ్యాషన్‌గా మారింది. ఎవరికి వారు తమ స్థాయికి తగినట్లు ఇళ్లలోనూ, బ్యూటీపార్లర్ల లోనూ అందానికి మెరుగులు దిద్దుకొంటుంటారు. చర్మ సౌందర్యం దగ్గర్నుంచీ కేశ సంరక్షణ వరకు వలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మగవారు ఇటీవలకాలంలో అందంగా కనిపించడంతో మహిళలతో పోటీపడుతూ వున్నా మహిళలను దృష్టిలో పెట్టుకొని అనేక కాస్మాటిక్ కంపెనీలు తయారుచేసి అందించే కాస్మాటిక్స్‌లో ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది టీ ట్రీ ఆయిల్. తేయాకు చెట్టు నుండి తీసే ఈ నూనెలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమాండ్ వుంది. అనేక దివ్యౌషద గుణాలు కల్గి వుండడం తోపాటు సౌందర్య సాధనాలలో ముఖ్యపాత్ర పోషిస్తుండడంతో ప్రత్యేకమైన ప్రాధాన్యత టీ ట్రీ ఆయిల్‌కు లభించిందని కాస్మాటిక్ స్పెషలిస్టులు చెబుతున్నారు. అన్నిరకాల చర్మసంబంధిత అవసరాలతోపాటు అనేక రకాలుగా ఇది ఔషధంగా పనిచేస్తుండడంతో ఇటీవల కాలంలో సౌందర్య ఉత్పత్తులలో టీ ట్రీ ఆయిల్‌ను విని యోగిస్తున్నారు. శరీరాన్ని శుభ్రపరిచే గుణం కలిగి వుండటంతోపాటు యాంటీ బ్యాక్టీరియల్‌గానూ ఉపకరిస్తుండడంతో ప్రతిదాంట్లోనూ టీ ట్రీ ఆయిల్‌ను ఉపయోగిస్తున్నారు. ముఖంపై మొటిమలను నివారించడంలో, ముఖంపై ఏర్పడిన మచ్చలు, ఇతర ఇన్‌ఫెక్షన్‌లతోపాటు కేశ సంరక్షణలో టీ ట్రీ ఆయిల్ పాత్ర ప్రధానమైనదని బ్యూటీషియన్‌లు పేర్కొంటున్నారు. ఫేషియల్స్, ఫేస్ ప్యాక్‌లు, షాంపులు, సబ్బులు, యాంటీ డాండ్రఫ్ షాంపులు, బాడీ మసాజ్ క్రీములలో టీ ట్రీ ఆయిల్ వున్నవి ప్రత్యేకంగా దొరుకుతుండడంతో ఇటీవల కాలంలో ఈ ఉత్పత్తులకు విశేష ప్రాధాన్యత లభించిందని రామలింగాపురం సెంటర్‌లోని కాస్మాటిక్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు.

సరికొత్త క్యారియర్లు, వాటర్ బాటిళ్లు!

స్కూళ్లు తెరచి విద్యార్థులు బడిబాట పడుతున్నారు. ప్రతి ఏడాది లాగే విద్యా సంవత్సరం ప్రారంభమై పాఠశాలలు పునఃప్రారంభమవుతున్నాయంటేనే తల్లిదండ్రులపై అదనపు భారం పడుతుంది. పుస్తకాల నుంచి పిల్లలకు కావాల్సిన గుడ్డలు, యూనిఫాం, బూట్లు వరకు సమస్తం కొత్తవాటిని కొనుగోలు చేయడం ప్రతి సంవత్సరం జరిగే పనే. స్కూలుకు వెళ్లే చిన్నారులకు పుస్తకాలు, ఆయా పాఠశాలలకు ప్రత్యేకంగా వుండే యూనిఫాం ఎంత ముఖ్యమో వాటర్ బాటిళ్లు, హాట్ బాక్సులు విద్యార్థనకు వెళ్లే పిల్లలకు ఆహారం, మంచినీరు అంతే అవసరం. తిండి కలిగితే కండ కలదోయ్... కండ కలవాడే మనిషోయ్ అని కవి చెప్పినట్లుగా శరీరానికి మంచి పోషకాహారం ఎంతో ముఖ్యం. మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా వుండడం ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాల్సిన అంశం. ముఖ్యంగా విద్యార్థులకు చక్కని ఆహారం



ద్వారా మంచి ఆరోగ్యం చేకూరి బాగా చదువుకొనేందుకు ఎంతగానో దోహద పడుతుంది. అందులోనూ ప్రస్తుత విద్యా విధానం విద్యార్థులపై మోయలేని భారాన్ని మోపడం వల్ల త్వరగా అలసిపోయే అవకాశాలు ఎక్కువగా వుంటున్నాయి. చిన్న తరగతుల నుంచే అధిక సంఖ్యలో పుస్తకాలు, పాఠ్యాంశాల బోధనలోనూ విపరీతమైన భారం. ఉదయం స్కూలుకు వచ్చింది మొదలు సాయంత్రం పాఠశాల ముగిసే వరకు, ఆ తర్వాత ప్రత్యేక క్లాసుల పేరుతో అలసి సొలసిపోయే పిల్లలకు ఆహారం, మంచినీరు అనేది చాలా అవసరం. వీటిని అందించేందుకు వాటర్ బాటిళ్లు, క్యారియర్లు కూడా ఎంతో అవసరం అవుతాయి. పిల్లలకు ఆహారాన్ని పెట్టి పంపించేందుకుగానూ క్యారియర్లు అనేవి ఎంతో ఉపయోగపడతాయని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మామూలుగా దొరికే క్యారియర్ల స్థానంలో పలురకాల హాట్ బాక్స్‌లు మార్కెట్‌లో లభిస్తున్నాయి. చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగులు, డిజైన్లలో వుండే వాటర్ బాటిళ్లు, హాట్ బాక్స్‌లు విస్తృతశ్రేణిలో లభ్యమవుతున్నాయి. పాఠశాలలు తెరచిన సమయంలో వీటికి ఎక్కడలేని డిమాండ్ వుంటుందడంతో ఏ షాపులో చూసినా తల్లిదండ్రులు, విద్యార్థులతో కిటకిటలాడుతున్నాయి. సాధారణ కంపెనీలు తయారుచేసి అమ్మకాలు సాగించే తక్కువ ఖరీదువి మొదలు పెద్ద కంపెనీల వస్తువులు దొరుకుతుండడంతో ఈ మాసంలో క్రొత్తగా స్కూలులో చేరే విద్యార్థులు, పిల్లలు వీటిని విరివిగా కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు



అందమైన పాదాల కోసం మసాజర్స్

శరీరాన్ని అందంగా వుంచుకొనేందుకు ఎన్నో రకాల చికిత్సలు అందుబాటులో వున్నాయి. తెలిసినవారు ఇళ్లలో చేసుకోవడంతోపాటు, సౌందర్య పోషణలో ప్రత్యేక కోర్సు చేసిన వారు ప్రత్యేకంగా బ్యూటీ పార్లర్‌లను ఏర్పాటు చేసి సౌందర్యాన్ని ఇనుమడింప చేయడంలో నిమగ్నమై వుంటున్నారు. ఎవరికి వారు తమ



కున్న అందం మరింతగా మెరుగు పరచుకొనేందుకు తగిన చర్యలు తీసుకొంటుంటారు. బ్యూటీషియన్ల చిట్కాలు పాటించడం, పార్లర్‌లలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం చేస్తుంటారు. ముఖారవిందానికి అందరూ తగిన ప్రాధాన్యత నిస్తారు. చంద్రబింబం లాంటి ముఖం కల్గి వుండాలని కోరుకొనేవారు ఎంతో మంది వున్నారు. వయసును బట్టి శరీరంలో వచ్చే మార్పుల వల్ల అందం దెబ్బతినకుండా వుండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేవారు నిత్యం మనకు కన్పిస్తూనే వుంటారు. మొటిమలు, మచ్చలు, ఎండ్‌కాలంలో తిరగడం, దుమ్ము ధూళి పడటం వల్ల ముఖంపై వచ్చే మార్పులను పోగొట్టుకొని ముఖాన్ని తాజాగా, ప్రకాశవంతంగా వుంచుకొనేందుకు ఎన్నో చికిత్సలు వున్నాయి. వాటిలో ఫేషియల్స్ చెప్పుకోతగ్గవి. ముఖంతోపాటు అందమైన కురులను కల్గి వుండాలని ప్రతి మహిళా కోరుకుంటుంది. వెంట్రుకలు రాలిపోకుండా, చిట్లకుండా వుండేందుకు కేశ సంరక్షణను చేపడుతుంటారు. వీటి తర్వాత స్థానం పాదాలది. మృదువైన, కోమలమైన పాదాలను కల్గి వుండేందుకు యువతులు ఎంత గానో శ్రద్ధ వహిస్తారు. నిత్యం ఇంటివనిలో నిమగ్నమైపోవడం వల్ల, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల, పాదాలు పగుళ్ళు ఏర్పడడం, ఫంగల్ ఇన్‌ఫెక్షన్స్ రావడం జరుగుతుంటుంది. మహిళల్లో ఎక్కువ మంది ఈ సమస్యలను ఎదుర్కొంటుంటారు. దీనిని అధిగమించేందుకు బ్యూటీపార్లర్‌లో పెడిక్యూర్‌ను చేయించుకొంటుంటారు. పాదాలకు ఇచ్చే ప్రత్యేకమైన చికిత్స పెడిక్యూర్. పాదాలయొక్క చర్మాన్ని శుభ్రపరచి, మృతకణాలను తొలగించి, పరిశుభ్రంగా ఉంచేందుకు పెడిక్యూర్ మంచి ఫలితాలను ఇస్తుంది. బ్యూటీ పార్లర్‌లకు వెళ్లకుండా ఇళ్లలోనే ఎవరికి వారు పాదాలను శుభ్రంగా వుంచుకొనేందుకు ఫుట్ మసాజర్స్ వచ్చి వున్నాయి. చిన్న టబ్ లాగా వుండే ఈ మసాజర్స్‌లో పాదాలను వుంచినట్లయితే తగిన విశ్రాంతి లభించడంతోపాటు శుభ్రమవుతాయి. విద్యుత్ కనెక్షన్ కలిగి వుండే ఈ మసాజర్స్‌లో గోరు వెచ్చని నీరుతోపాటు, వైబ్రేషన్స్ వుండటం వల్ల ఫుట్‌సాల్ట్‌ను ఉపయోగించి పాదాలను శుభ్రం చేసుకోవటం సులభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అందమైన పాదాల కోసం ఒకసారి మసాజర్స్‌లో కాళ్లు పెడదామా?





నేరేడు పళ్లు... కిలో వంద!

ఏ కాలంలో ప్రకృతి సిద్ధంగా వచ్చే పళ్లను ఆకాలంలో తప్పని సరిగా తినమని పెద్దలు సలహాయిస్తుంటారు. సహజంగా ఈ సీజన్‌లో మామిడి కాయలు, జామపళ్లు, నేరేడు పళ్లు మార్కెట్‌కు వస్తాయి. ఏడాదికొకసారైనా నేరేడు పళ్లు తినాలన్నది పెద్దల మాట.

కొని తినగలమా?

కానీ సామాన్యులు కొని తినలేని రేటు నేరేడు పళ్లు పలుకుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు మార్కెట్‌కు హైబ్రీడ్ రకం నేరేడు పళ్లు వచ్చివున్నాయి. ఇవి కిలో నిలబెట్టి 100 రూపాయలమ్ముతున్నారు. కిలో వందరూపాయలు పెట్టి ఎవరైనా స్థాయిగల వారు కొన్నా అరవై పళ్లను మించి రావడం లేదు. మంచి పళ్లను ఏరుకోను వ్యాపారస్తులు ఒప్పుకోవడం లేదు. మార్కెట్ వద్ద కిలో కాయలు కొంటే 750 గ్రాములే వస్తాయన్నది జగ మెరిగిన సత్యం. విరివిగా మామిడి కాయలు మార్కెట్‌కు వచ్చినా బంగినపల్లి మామిడికాయలు రెండు 40 రూపాయలుగా నిలబెట్టి అమ్ముతున్నారు. మిగతా రకాలు తినగలిగిన రుచిలో లేవు. పులుపు ద్రాక్ష కిలో 60 రూపాయలకు అమ్ముతుంటే; మంచి యాపిల్ పండు 25 రూపాయలు. దానిమ్మ పండు 25 రూపాయలుగా అమ్ముతున్నారు. రోగం రొష్టులొచ్చిన వాళ్లు డాక్టర్ల సలహా మేరకు ప్రకృతి సిద్ధంగా లభించే పళ్లను తినాలన్నా కొని తినలేని స్థితే. కలికాలం కాబట్టి ఇటువంటి ధరల పెరుగుదలలు ఎన్ని చూడాలో?

ఎసిబి వలలో

ఇరిగేషన్ శాఖ పెద్ద చేప!



నెల్లూరు రామ్‌నగర్‌లో ఇఇ దయాకర్‌రెడ్డి నిర్మించిన అపార్ట్‌మెంట్.

ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న పనులు నీటి పారుదల శాఖలో పనిచేసే అధికారులను కోటీశ్వరులను చేస్తున్నాయి. దీనికి నిదర్శనంగా గత వారం ఎసిబి వలలో పడిన గూడూరు ఇరిగేషన్ ఇ.ఇ దయాకర్‌రెడ్డిని చెప్పుకోవచ్చు. దయాకర్‌రెడ్డికి సంబంధించిన 3.50 కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులను ఎసిబి అధికారులు సీజ్ చేసారంటే తెలియకుండా ఆయనకు ఇంకెన్ని కోట్ల రూపాయల ఆస్తులు వున్నాయో అర్థం చేసుకోవచ్చు. దయాకర్‌రెడ్డికి నెల్లూరు దర్గామిట్టలోని సరస్వతి నగర్‌లో కోటి రూపాయల విలువచేసే పెద్ద భవంతి వుంది. దీనిలోనే ఆయన నివసిస్తున్నారు. ఏళ్ల తర

ఇఇ దయాకర్‌రెడ్డి లాగా కోట్లు గడించిన వారెందరో?

బడి జిల్లాలో పాతుకపోయి సంపాదించిన అక్రమార్జనతో భార్య, బావమర్ది పేరిట చెన్నైలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. నెల్లూరు రామ్ నగర్‌లో ఎసిబి కార్యాలయం వున్న వీధిలో దయాకర్‌రెడ్డి రెండు అపార్టుమెంట్లు నిర్మించాడు. వీటి పనుల పర్యవేక్షణకు రోజూ వస్తూపోతూ ఎసిబి డిఎస్పీ చౌదరి కంట్లో పడ్డాడు. మరుసటి రోజు నుండి చౌదరి, దయాకర్‌రెడ్డి గూర్చి ఆరాతీస్తే లెక్కలేనన్ని ఆస్తుల వివరాలు తెలిశాయి. విషయాన్ని ఎసిబి జాయింట్ డైరెక్టర్ చారుసిన్హాకు తెలియజేసి ఆమె నేతృత్వంలోనే 20వ తేదీ తెల్లవారు జామున దయాకర్‌రెడ్డి ఇంటిపై

తొలివ 14వ పేజీలో



బియ్యం స్మగ్లర్లపై ఉక్కుపాదం

అధికార పార్టీ అండదండలున్న వారిని వదిలేస్తున్నారా?

బియ్యం అక్రమ రవాణా వ్యాపారానికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు సదుం బిగించారు. ఎస్పీ మల్లారెడ్డి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ పాల్‌రాజ్ సంయుక్తంగా కలసి అడుగులు వేస్తున్నారు. ఈ జాయింట్ వెంచర్ చేసిన బాక్‌గ్రౌండ్ ఎఫెక్ట్ మూలంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించే పేరు మోసిన స్మగ్లర్ అయ్యపరెడ్డిని పి.డి యాక్ట్‌పై అరెస్ట్ చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ఏప్రిల్ 1వ తేదీ ప్రారంభించింది. సరుపేదలకు అందాల్సిన ఈ బియ్యాన్ని కొందరు బియ్యం స్మగ్లర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. చెన్నై నుంచి నెల్లూరుకు, నెల్లూరు నుంచి చెన్నైకు రేషన్ బియ్యాన్ని తరలించే 30 మంది ఘరానా స్మగ్లర్లు నెల్లూరు, కావలి, సూళ్లూరుపేట కేంద్రాలుగా చేసుకొని తమ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. కావలిలో జరిగే ఈ అక్రమ వ్యాపారాన్నిప్రకాశం జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేనే రింగ్ లీడర్ అని పోలీసులకు తెలుసు. నెల్లూరులో స్మగ్లింగ్‌పై బతికే ఎనిమిది మందికి 'డాన్'గా వ్యవహరించే నాయకుని గూర్చి పోలీసులకు తెలుసు. ఈ ఎనిమిది మందిలో ఒకరి ఇంటికి సిఎం నెల్లూరు పర్యటనలో బ్రేక్‌ఫాస్ట్‌కు వెళ్లి రావడం వల్ల వీరి అక్రమ వ్యాపారాల

తొలివ 14వ పేజీలో

కార్పొరేటర్ల చేతిలో ఆరోగ్యశ్రీ కార్డులు

బడుగు, బలహీనవర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యశాలల్లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులను ప్రవేశపెట్టింది. ఈ కార్డులను రేషన్ షాపుల డీలర్ల ద్వారా తెల్ల రేషన్‌కార్డు కల్గిన వారందరికీ పంపిణీ చేయాలని జిల్లా అధికార యంత్రాంగం నిర్ణయించింది. కానీ ఈ కార్డుల పంపిణీ క్రెడిట్‌ను తాము కొట్టేయాలని అధికార పార్టీ నేతలు తలపోశారు. నెల్లూరు నగరంలోని కొన్ని డివిజన్లలో ఎమ్మెల్యే వాటిని పంపిణీ చేశారు. కొన్ని చోట్ల ఆయన సహోదరుడు జయకుమార్ రెడ్డి, కార్పొరేటర్ భానుశ్రీ చేతుల మీదుగా ఈ కార్డులను పంపిణీ చేయించారు. వాస్తవానికి ఈ కార్డులు రెవిన్యూ యంత్రాంగం వద్ద వుండాలి. వారు అధికార పార్టీ వత్తిడి భరించలేక కార్పొరేటర్ల చేతికి ఇచ్చేశారు. 30, 31 డివిజన్లలో కార్పొరేటర్లు స్వర్ణా వెంకయ్య, మద్దా షాలినిల ఇళ్లలో ఆరోగ్యశ్రీ కార్డులున్నాయి. వీరు ఈ కార్డుల కోసం ప్రజలు వెళ్లినా ఉదయం, సాయంత్రం రమ్మని తిప్పుకొంటున్నారు. దీంతో అత్యవసరంగా ఏదైనా వైద్యం చేయించుకోవాలన్న ప్రజలు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులకోసం చకోర పక్షుల్లా ఎదురుచూడక తప్పదం లేదు. నగరంలో 25 శాతం కూడా పంపిణీ కాని ఈ కార్డుల పంపిణీకి జిల్లా అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మద్యం పాటల్లో జిల్లా ఘనతిది!



రికార్డు స్థాయిలో జరిగిన మద్యం షాపుల పాటలు అందర్నీ ఆశ్చర్యపర్చాయి. అన్ని వ్యాపారాల్లో బ్రాందీ వ్యాపారమే బెటర్ అన్న నానుడిని సృష్టించాయి. జనాభా, విస్తీర్ణపరంగా రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పోల్చితే నెల్లూరు జిల్లా చిన్నదైనా, మద్యం పాటల్లో రాష్ట్రస్థాయిలో ఏడవ స్థానాన్ని కైవసం చేసుకొంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో రంగారెడ్డిజిల్లాలో 308 కోట్ల రూపాయలకు మద్యం షాపులు పాడుకోగా విశాఖపట్నంలో 224కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లాలో 221కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 187 కోట్లు, హైదరాబాద్‌లో 183కోట్లు, ప్రకాశం జిల్లాలో 169 కోట్లుకు మద్యం పాటలు తెగాయి. నెల్లూరు జిల్లాలో మద్యం షాపుల పాట 148 కోట్లకు ఎగబ్రాకింది. గడచిన ఆర్థిక సంవత్సరం ఈ పాట 87 కోట్ల రూపాయలే. మిగతా జిల్లాలతో పోల్చుకుంటే నెల్లూరులో 148కోట్లకు పాట పెద్ద పాట కాదని లిక్కర్ కింగ్స్ అంటున్నారు. ఏదైనా మద్య వ్యతిరేక వుద్యమానికి ఊపిరి పోసిన జిల్లాలో మద్యం ఏరులై ప్రవహించడం బాధాకరం. నెల్లూరు

రాష్ట్రంలో పదవ స్థానం

నగరంలో మద్యం షాపులకు తోకలుగా పెట్టిన బెల్ట్ షాపుల వల్ల పలు అనర్థాలు జరుగుతున్నాయి. అయినా పట్టించుకొనే వారే లేరు. మద్యం టెండర్లను పరిమిత సంఖ్యలో లోక్‌సత్తా కార్యకర్తలు అడ్డుకొన్నారే తప్ప జిల్లాలో గతంలో మద్య వ్యతిరేక వుద్యమంలో పాల్గొన్న సిపిఎం నేతలు ఆ ఛాయలకు రాకపోవడం విస్మయం గొల్పింది.

వారఫలాలు

తేది 28-6-2008 నుంచి 4-7-2008 వరకు మిథునంలో రవి, శుక్రులు; వృషభంలో బుధుడు; సింహంలో కుజ, శనులు; ధనస్సులో గురువు; మకరంలో రాహువు; కర్కాటంలో కేతువు; మేష, వృషభ, మిథున, కర్కాటకాల్లో చంద్రుడు సంచరిస్తారు.



మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

సోదరులతో ఉంటూ వచ్చిన కలతలు తొలగుతాయి. ప్రతి పనిలో విజయసాధన మీదే. ధనాదాయులోపం తగ్గుతుంది. ఎన్ని సమస్యలు వచ్చినా ఎదురొడ్డి నిలబడగలరు. క్రొత్త వస్తువులు కొంటారు. రాదనుకొన్న నగదు చేతికందుతుంది. వ్యాపారులకు సమాజంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి. పోటీల నెదుర్కొంటారు. రాజకీయులకు, వృత్తిపరులకు, కళాకారులకు మంచి కాలం. విద్యార్థులకు చక్కని కాలం.



వృషభం (కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశిర 1,2 పా.)

సోదరులు అన్నివిధాల కలసి వస్తారు. కీళ్ల నొప్పులు ఉండవచ్చు. వాహనాలు మార్పిడి చేస్తారు. లేదా కొత్తవి కొంటారు. తెలివితేటలు చక్కగా రాణిస్తాయి. బంధుమిత్రుల తోడ్పాటు చక్కగా వుంటుంది. భార్యాభర్తల మధ్య సంబంధం బాగుండదు. గొడవలు తలెత్తుతాయి. తల్లికి ఆరోగ్య లోపం. వ్యాపారం బాగా సాగే అవకాశాలు కనిపించడం లేదు. సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగాలి. వృత్తిపరులు, కళాకారులకు సాధారణం.



మిథునం (మృగశిర 3,4 పా., ఆర్ర్ద, పునర్వసు 1,2,3 పా.)

పాత అప్పులు తీరుతాయి. వారారంభంలో కొంత శ్రమ, అలసట ఉండవచ్చు. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. సంతానం కోరికలను తీర్చడానికి ప్రయత్నిస్తారు. కంటి ఆరోగ్యం జాగ్రత్త. ప్రయాణాలు లాభిస్తాయి. సోదరుల తోడ్పాటు బాగా వుంటుంది. వ్యాపారం బాగా సాగుతుంది. పోటీలనెదుర్కొంటారు. రాని బాకీలు వసూలవుతాయి. వృత్తిపరులు, కళాకారులు తమ ప్రతిభను చాటుకొంటారు.



కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ముఖ్యమైన నిర్ణయాల్లో తొందరపాటు వద్దు. ధనాదాయం ఉత్సాహాన్నిస్తుంది. సోదరులకు సాయమందిస్తారు. విరోధులు అణిగి వుంటారు. అప్పులు తీరుతాయి. దైవకార్యాల్లో పాల్గొంటారు. మొక్కుబడులు పూర్తి చేస్తారు. ప్రభుత్వ సంబంధిత పనులు చక్కబడతాయి. రాజకీయులకు మంచి కాలం. ఉత్సాహంగా పాల్గొంటారు. శ్రమాధిక్యత వున్నా పనులు లాభకరంగా ముగుస్తాయి. వ్యాపారులు లాభ పరంపరలనందుకొంటారు.



సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఇబ్బందుల నుండి బయట పడతారు. శ్రమ ఫలవంతమవుతుంది. అడ్డుపడి ఆగిపోయిన పనులు బాగా సాగుతాయి. ప్రభుత్వ సంబంధిత పనులు అనుకూలంగా జరుగుతాయి. వాహనాలు రిపేరుకు వస్తాయి. మహాత్ములను దర్శిస్తారు. ఆలోచించి ముఖ్య నిర్ణయాలు తీసుకోవాలి. దూర దేశీయుల సాయం అందుతుంది. వ్యాపారం లాభకరంగా సాగుతుంది. రాని బాకీలు వసూలు అవుతాయి. విద్యార్థులకు, వృత్తిపరులకు శ్రమ.



కన్య (ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

అనారోగ్యం నుండి కోలుకుంటారు. క్రొత్త మిత్రులు లభిస్తారు. ఆగిపోయిన పనులు ఒక కొలిక్కి వస్తాయి. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. సంతానంతో ఉంటూ వచ్చిన భిన్నాభిప్రాయాలు తొలగిపోతాయి. సోదరులతో సమస్యలుండవచ్చు. శ్రమ, ఒత్తిడులకు గురౌతారు. ముఖ్యమైన పత్రాలలో సంతకాలు చేసే సమయంలో జాగ్రత్త అవసరం. వ్యాపారులు, భాగస్వాములతో, పనివారితో జాగ్రత్తగా నడుచుకోవాలి.



తుల (చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

నూతన వస్త్రాభరణాలు కొంటారు. ధనాదాయ లోపం తొలగుతుంది. భార్యాభర్తల మధ్య పరస్పర అనురాగం పెరుగుతుంది. ఇంతకు ముందుండిన ఆందోళనలు తొలగుతాయి. సోదరుల సాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఇరుగు పొరుగు వారితో సర్దుకుపోవాలి. వ్యాపారులకు బాకీలు వసూలవుతాయి. మంచి నేర్పుతో వృద్ధి చేస్తారు. తమ సమయస్ఫూర్తితో ఉద్యోగులు పైవారిని ఆకట్టుకొంటారు.



వృశ్చికం (విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఎన్నాళ్లగానో ఎదురుచూసిన పనులు నెరవేరుతాయి. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. నేర్పుగా అన్ని పనులు సాధిస్తారు. ఉన్నతవిద్యలో రాణింపు వుంటుంది. సంతాన మూలక సంతోషం లభిస్తుంది. గుండె, కళ్లకు సంబంధించిన బాధలుండవచ్చు. ప్రభుత్వ సంబంధిత పనులు సులువుగా ముగుస్తాయి. పనివాళ్ల తోడ్పాటు, వ్యాపారవృద్ధి వుంటుంది. ఉద్యోగులకు వేతన విషయాల్లో సమస్యలు తొలగుతాయి.



ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

తల్లి ఆరోగ్యం కుదుటపడుతుంది. అనవసరపు ఒత్తిడి, ముక్కోపం రావచ్చు. సమాజంలో పెద్దల పరిచయం లాభదాయకమవుతుంది. ఆస్తి సంబంధిత విషయాలు సుముఖంగా నిర్వహింపబడతాయి. ఇరుగు పొరుగు వారు, బంధువులు సాయమందిస్తారు. వ్యాపారంలో నిశితంగా పాల్గొంటారు. భాగస్వాములు మీ సలహాలను స్వాగతిస్తారు. సహోద్యోగుల తోడ్పాటు చక్కగా వుంటుంది. విద్యార్థులకు చాలా మంచి సమయం.




మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ప్రేమ వ్యవహారాల్లో జాగ్రత్తగా అడుగు వేయాలి. మోసపోయే అవకాశాలున్నాయి. ఆరోగ్య విషయంలో అతి జాగ్రత్త అవసరం. ప్రమాదాల్లో చిక్కుకునే అవకాశం కలదు. బంధువులకు దూరం అవుతారు. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న సమస్యలు వస్తూ పోతూ వుంటాయి. వ్యాపారంలో పోటీలుంటాయి. ఉద్యోగులకు పనిభారం ఎక్కువగా ఉండినా వేతన విషయంలో లాభకరంగా వుంటుంది. పెర్క్‌లు బాగా అందుతాయి.



కుంభం (ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఈ వారం చాలా తృప్తికరంగా వుంటుంది. పరస్పర అవగాహన బాగా వుండి భారాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. సోదరులు సమయానికి అందివస్తారు. వాహనాల రిపేరు అవకాశాలున్నాయి. విసుగు తగ్గుముఖం పడుతుంది. ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. వస్త్రాభరణాలు కొంటారు. అలసట, అనవసరపు భయం, ఇతరులతో విరోధ భావం కానవస్తాయి. వ్యాపారులు శ్రద్ధగా తమ పని సాగిస్తారు.



మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

గృహ వసతి పెంపొందించుకొంటారు. ఆస్తితగాదాల సమస్యలు తీరుతాయి. పనుల్లో అడ్డంకులు తొలగుతాయి. కుటుంబ సభ్యుల సమస్యలు తీరుస్తారు. సోదరుల ద్వారా మంచి జరుగుతుంది. చాలావరకు ఆందోళనలు వీడుతాయి. వివాహం కాని వారికి వివాహం నిశ్చయమవుతుంది. ఉద్యోగులకు పనిభారం ఎక్కువ. సహోద్యోగులతో గొడవలుండవచ్చు. రాని బాకీలు నేర్పుగా వసూలు చేస్తారు. ప్రతిష్ఠ పెరుగుతుంది.

పంచాంగం

శుభ ముహూర్తాలు లేవు.

జూన్, జూలై తిథులు
జేష్ఠ బహుళ

28 శని	దశమి	రా.12.35 గం.ల.వ
29 ఆది	ఏకాదశి	రా.9.39 గం.ల.వ
30 సోమ	ద్వాదశి	సా.6.20గం.ల.వ
1 మంగళ	త్రయోదశి	మ.2.47గం.ల.వ
2 బుధ	చతుర్దశి	ఉ.11.10 గం.ల.వ
3 గురు	అమావాస్య	ఉ.7.37 గం.ల.వ
	ఆషాడ మాసం	
	పాడ్యమి	తె.4.20 గం.ల.వ
4 శుక్ర	విదియ	రా.1.29 గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com

చెట్టుకు, మనిషికి లింకు!

టి.దశయ్య నెల్లూరు

* ఆమధ్యెక్కడో చదివాను. మనిషికి మిత్ర, శత్రు వృక్షాలు కూడా వుంటాయట గదా?

వాస్తు శాస్త్ర గ్రంథాలు ఈ విషయాన్ని నిజమేనంటున్నాయి. పూర్వాబాద్ర నక్షత్రంలో పుట్టినవారికి మామిడి మిత్రం. జువ్వి వేధ. ఉసిరిక శత్రు వృక్షం అన్నారు కశ్యప వాస్తులో.

జి.తులశమ్మ గూడూరు

* అపార్టుమెంటులో చేరాక చికాకులెక్కువయ్యాయి. మార్చమంటారా?

స్వంత, బాడుగ యిళ్లు ఏవైనా వాస్తు దోషాలుంటే ఇంతేనమ్మా! అందునా మీకు ఉత్తరం యిల్లు కలసిరాదు.

డాక్టర్ అనిరున్నీసా బేగంపేట

* ఆస్పత్రి ఆదాయం పుష్కలంగుండి పడిపోయింది. పనివాళ్లెవరూ నిలకడగా వుండటం లేదు.

ప్లాను, ఫోటో చూశాక నైరుతి, వాయువ్యాలు పెరిగిన మీ భవంతిలో నెగ్గుకు రావడం కష్టం. అందునా ఎడ ముఖం, పెడముఖంగా వున్న గదులు ఆస్పత్రి ఆకర్షణను తగ్గిస్తాయి.

ఎ.విజయలక్ష్మి నెల్లూరు

* వాడి రూమ్మేట్‌తో గానీ ఈసారి పరీక్షల్లో అద్భుతంగా మార్కులొచ్చాయి.

మీ వాడి వివరాలు గణించాక గత మే నుంచి అతడికి 'గురుదశ' ప్రారంభమైంది. పుష్యరాగం 1 కేరట్ నవరత్నం కుడి చిటికెన వ్రేలికి ధరింపజేయండి.

ఎమ్.శారద తార్నాక

* ఇంట్లో ఆందోళనలు, ఆర్థిక సమస్యలూ ఎక్కువైపోయాయి.

మీ ప్లాను ప్రకారం వాయువ్యంలో వున్న సెప్టిక్ ట్యాంకు వెంటనే తీసి వేయండి. మీ ఇంటికి 'కుబేర యంత్రం' సరిపోతుంది.

వాస్తు సందేహాలు- సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

డి.సత్యం గుంటూరు

* స్థలానికి శ్మశానం ఓ వంద అడుగుల దూరంలో వుంటుంది.

ఇల్లు, స్థలం వేటికైనా ఒక కిలో మీటరు దూరంలో వుండాలి. శ్మశానం ఇంటికి ఏ దిక్కులో వున్నా ఇల్లు ఎక్కిరాదు.

కె.లక్ష్మీప్రసూన గుంటూరు

* ఎప్పుడూ ఉక్కులా వుండే ఆయన ఈ మధ్య రెండుసార్లు ఆస్పత్రిలో చేరారు.

నైరుతి బాత్రూం 'మూత' అయింది. దాన్ని తొలగించండి. వాయువ్యం ఉత్తర హద్దు గోడను తీసివేయండి. పరిస్థితులు చక్కబడతాయి.

ఐ.రమణమూర్తి విజయవాడ

* ఆ విద్యాసంస్థ పరిస్థితి ఎందుకట్లా అయింది?

ఉత్తర వాయువ్యం వీధి పోటు అంత సామాన్యమైంది కాదు. మానసికంగా మనిషిని పరుగులెత్తిస్తుంది. అందువల్లే మీ మిత్రుడు విద్యాసంస్థను అమ్మివేశాడు.

కె.లక్ష్మీనరసయ్య కర్నూలు

* వ్యాపారసంస్థ ప్రారంభించి రెండేళ్లు అవుతోంది. అప్పులు మాత్రం మిగులుతున్నాయి.

సంస్థను ప్రారంభించిన వారి వల్ల కూడా ఇట్లా జరుగుతుంది. అయితే మీరు సెట్టింగ్ నైరుతికి మార్చి పశ్చిమ వాయువ్య ద్వారాన్ని ఏర్పాటు చేయండి. మార్పు కనిపించవచ్చు.

డి.నరసింహారావు చీరాల

* నా రాశి తుల. నాకు ఏ వ్యాపారాలు కలిసి వస్తాయి?

మీకు వస్త్రం, బియ్యం, బంగారు వ్యాపారాలు బాగా కలసొస్తాయి. మీకు సర్వయంత్రం 'గణపతి మహాయంత్రం'.

కవిత

"అధోగతే"

"పడమటి సంధ్యారాగం
కుడియెడమల కుసుమ పరాగం"
అన్న సౌందర్య, సాహిత్య
వాణీ ప్రసూనాలకు
తియతేనియ - సంగీత బాణీ మాధుర్యాలు
జత చేశారు - ఆనాటి మేటి రసజ్ఞులు.

ఏం "పాడు"తున్నారో అర్థంకాని
మాటల - ఈటెలకు - మితిమీరిన
సంగీత - వాయిద్యాల - పోటులు
జతచేసి - చెవులకు పోటు
పుట్టిస్తున్నారు యీనాటి మేటి సంగీత, సాహిత్య
రసైకోన్మాదులు.

వలువల్లో - సొగసుదనాల
విలువలు - దాచుకున్నారు
ఆనాటి మేటి నటీ శిరోమణులు
వలువలూడదీసి - సొగసంతా విప్పిచూపి
మానాభిమానాలకు - స్వస్తి చెప్పారు
ఈనాటి మేటి నటీమణులు.

మొన్నో "పాండు రంగడు" సినిమా నిన్నో
వార్తా పత్రికలో చూదా - ఆఖరకు
ఫంక్షన్లకు మిడ్డీలు - చడ్డీలు
వేసుకొచ్చి చూచే వారికి అటెంషన్
తొలగించి టెన్షన్ పెంచుతున్నారు
నేటి మేటి హీరోయిన్లు.

ఇలానే కొనసాగితే తెలుగు చలన చిత్రసీమ
మరో "హాలీవుడ్"లా మారి - అధః
పతనానికి అణగారి పోతుందేమోనన్న
ఆవేదన - అంతాంతరాళాలను - కుదిపి వేస్తుంది.

- టి.కృష్ణమాచారి, నెల్లూరు.

షాపింగ్ కాంప్లెక్స్‌ల అద్దె వసూళ్లలో చేతివాటం!

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌ల నుండి అద్దె వసూలు చేయడంలో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల నుంచి ప్రతినెల క్రమం తప్పకుండా అద్దె వసూలు చేయాలన్న నిబంధన వుంది. అయితే అద్దె వసూలుకు వెళ్లే బిల్‌కలెక్టర్లు షాపుల నిర్వాహకుల నుంచి నెలసరి మామూళ్లు దండుకుంటూ అద్దె గురించి పట్టించుకోవడం లేదు.

నెల్లూరు నగరంలో మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లలో 146 షాపులున్నాయి. పప్పుల వీధిలో 31, చిన్నబజారు మార్కెట్ వద్ద 3, గాంధీబొమ్మ వద్ద గల జెవిఆర్ కాంప్లెక్స్‌లో 26, మద్రాస్ బస్టాండ్ వద్ద 18, డైకస్ రోడ్డులో 6, ఎ.సి.సుబ్బారెడ్డి విగ్రహం వద్ద 10, అర్చన సినిమా థియేటర్ వద్ద 26, స్టోన్‌హౌస్‌పేటలో 4, సుబేదారుపేటలో 13, గాంధీబొమ్మ వద్ద 22 షాపులున్నాయి. ఈ షాపులన్నింటికీ కలిపి నెలకు ఎనిమిది లక్షల రూపాయల మేర అద్దె వసూలు చేయాల్సి చేయాలి.

కానీ అధికారుల అవినీతి, పాలకవర్గం మెతక వైఖరి కారణంగా అద్దె సక్రమంగా వసూలు కావడం లేదు. దీనికితోడు పాలకవర్గంలోని విబేధాలను అధికారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిరంతరం విమర్శలు, ఆరోపణలు చేసుకుంటూ కార్పొరేషన్ పరిపాలన గురించి పాలకవర్గం పట్టించుకోక పోవడంతో అధికారులు అద్దె వసూళ్ల గురించి దృష్టి సారించకుండా మామూళ్ల వసూళ్లు చేసుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.


నెల్లూరు గాంధీబొమ్మ వద్ద కార్పొరేషన్ నిర్మించిన జిలగం వెంగళరావు షాపింగ్ కాంప్లెక్స్.

మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన షాపులలో అధిక శాతం నగర ఎమ్మెల్యే అనుచరులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. షాపు నిర్వాహకులకు ఎమ్మెల్యే అండదండలు వుండడం వల్ల బిల్ కలెక్టర్లు తమకెందుకొచ్చిన ఇబ్బంది అనుకొని మిన్నకుండిపోతున్నారు. ప్రతి నెల వసూలు కావాల్సిన అద్దె బకాయిలు పేరుకు పోవడంతో కార్పొరేషన్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది.

షాపింగ్ కాంప్లెక్స్‌లలోని గదులు ఎవరెవరికి కేటాయించి వున్నారన్న సమాచారం తెలిపే ఫైళ్లు కూడా ప్రస్తుతం కార్పొరేషన్ కార్యాలయంలో కనిపించడం లేదు. ప్రస్తుతం మునిసిపల్ కార్పొరేషన్‌కు షాపింగ్ కాంప్లెక్స్‌ల నుంచి వసూలు కావాల్సిన బకాయిలు కోటి 50 లక్షలకు పైగానే వున్నాయి. కార్పొరేషన్‌కు చెందిన షాపులను వేలం పాట ద్వారా దక్కించుకున్న వారు మూడు సంవత్సరాల వరకు అగ్రిమెంటు చేసుకుంటారు. కాల పరిమితి తీరిన అనంతరం మరో మూడు సంవత్సరాల పాటు రెన్యువల్ చేయించుకునే అవకాశం వుంటుంది.

అయితే మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నిబంధనలు పాటించకుండా సంవత్సరాల తరబడి షాపులను ఒకరికి రెన్యువల్ చేస్తున్నారు. షాపులను వేలంపాట నిర్వహించే దగ్గర నుండి అద్దె వసూళ్ల చేపే వరకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది వేలాది రూపాయలు మామూళ్ల రూపంలో వసూలు చేసుకుంటారు. నగరంలోని మద్రాస్ బస్టాండ్, గాంధీ బొమ్మ, చిన్నబజారు మార్కెట్ ప్రాంతాలలో వున్న షాపులకు అధిక డిమాండ్ వుంది. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో షాపులు నిర్వహించుకుంటున్న వారు వ్యాపారవరంగా అధిక లాభాలు గడిస్తున్నారు.

దీంతో వీరు షాపులను ఖాళీ చేయడానికి ఒప్పుకోవడం లేదు. రెన్యువల్ చేసుకోరు, అద్దె చెల్లించరు. మరొకరిని పోటీకి రాకుండా అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ విషయం అధికారులకు తెలిసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎందుకంటే ప్రతి నెల మామూళ్ల రూపంలో వేల రూపాయలు తీసుకొంటున్నారు కాబట్టి. షాపుల నుంచి ప్రతి నెల వసూలు చేసిన మామూళ్లను కార్పొరేషన్ సిబ్బంది సమానంగా వాటాలు పంచుకోవడంతో ఇటువంటి సంఘటనలు బయటకు పొక్కడం లేదు. అద్దె బకాయిల వసూళ్లపై దృష్టి సారిస్తే నగరాభివృద్ధితోపాటు, సిబ్బందికి ఇబ్బంది లేకుండా నెల నెలా జీతాలు ఇవ్వవచ్చు.

వరికి మద్దతు ధర 800 రూపాయలా?

ఇటీవల కేంద్ర ప్రభుత్వం వరి మద్దతు ధర క్వింటాల్‌కు 800 రూపాయలుగా నిర్ణయించింది. ఇప్పటి వరకు 750 రూపాయలుగా వున్న వరి మద్దతు ధరను ఈ యేడాది నుంచి 800 రూపాయలకు పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం ప్రకటించడం రైతులలో సర్వత్రా నిరసన వ్యక్తమవుతున్నది. వ్యవసాయం, వ్యవసాయ ధరల కమీషన్ కూడా వరి మద్దతు ధర 1000 రూపాయలుగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఇందులో సాధారణ రకానికి వెయ్యి 'ఎ' గ్రేడ్ రకానికి 1050 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని తన నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గోధుమకు వెయ్యి రూపాయలు మద్దతు ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గోధుమకు ఇస్తున్న విధంగానే వరికి 1000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తూనే వున్నాయి. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం రైతుల గోడు పట్టించు కోవడం లేదు. రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో పార్లమెంటు సభ్యులు వున్నా ఎవరు కూడా వరి మద్దతుపై కేంద్రంపై ఆశించిన మేర వత్తిడి తీసుకురాలేదన్న విమర్శలు కూడా వున్నాయి. వీరంతా రాష్ట్రానికి ప్రయోజనం కలిగించే అంశాల్లో వెనుకబడి పోతున్నారు.


మద్దతు ధర కోసం జాతీయ రహదారిపై ప్రతిపక్షాల ధర్నా

గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో వరికి మద్దతు ధర 1000 రూపాయలకు పెంచాలని తీర్మానం చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కూడా ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు లేఖలు సైతం రాయడం జరిగింది. ఆ తర్వాత రాష్ట్రం నుంచి ఎలాంటి వత్తిడి లేకపోవడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది.

ప్రస్తుత్తం అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినట్లే వ్యవసాయ ఖర్చు కూడా భారీగానే పెరిగింది. కౌలుకు ఎకరా భూమి తీసుకొని వరిసాగు చేయాలంటే దాదాపు 13 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది. స్వంత భూముల్లో వరి సాగు చేసేందుకు అన్ని రకాల ఖర్చులు కలిపి తొమ్మిది నుంచి పది వేల రూపాయల వరకు వ్యయం చేయాల్సి వస్తుంది.

ఈ క్రమంలో వరి సాగు చేయాలంటే రైతులు కష్ట, నష్టాలకు గురికావాల్సి వుంటుంది. వరికి కనీస మద్దతు ధర కల్పిస్తేనే వరి సాగు పట్ల రైతులు సుముఖత చూపే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక ప్రక్క వరికి కనీస మద్దతు ధర కల్పించక పోవడం, మరోప్రక్క కిలో బియ్యం 20 నుంచి 25 రూపాయల ధర పలకడంపై రైతులు సందిగ్ధంలో వున్నారు. ఈ నేపథ్యంలో పలువురు రైతుల అభిప్రాయాలు సేకరించి దిగువనిస్తున్నాం చదవండి.

రాష్ట్ర ప్రభుత్వం విఫలం

వరికి కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. వరి సాగులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోలేదు. వరికి వెయ్యి రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తుందని ఎదురుచూసిన రైతులకు చివరకు నిరాశే మిగిలింది.



శివ వెంకటేశ్వర్లు,
సూరాయపాళెం

వెయ్యి రూపాయలివ్వాలి!

వరికి కనీస మద్దతు ధర వెయ్యి రూపాయలు కల్పించాలి. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయం చేసేందుకు భారీగానే ఖర్చు చేయాల్సి వస్తుంది. వ్యవసాయ ఖర్చుల్ని పరిగణలోకి తీసుకోకుండా కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బాగోలేదు. గోధుమలకు ఇస్తున్న విధంగానే వరికి కూడా వెయ్యి రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించాలి.



పముజుల దశరథరామయ్య,
సిపిఐ జిల్లా కార్యదర్శి, నెల్లూరు

ఆందోళన చేస్తాం!



వరికి కనీస మద్దతు ధర కోసం రైతులను సమీకరించి ఆందోళన చేసేందుకు కృషి చేస్తాం. వరి సాగుపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తే భవిష్యత్తులో వరిసాగు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం వుంది. దీంతో ఆహార పదార్థాలకు కూడా తీవ్ర కొరత వస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కష్టాలను దృష్టిలో వుంచుకుని కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలి.

చంద్ర రాజగోపాల్, *రైతు సంఘం*



కష్టపడి పైకొచ్చా!

తెలుగులో వెంకటేష్ సరసన నటించిన ప్రీతిజింటా తెలుగు చిత్రాల్లో బిజీ అయ్యి ఈ మధ్య క్రికెట్ టీమ్ యజమానురాలైన సంగతి అందరికీ తెలిసిందే. ఐపీఎల్ మ్యాచ్‌లలో మొహాలీ టీమ్ అధినేత అయినందుకు మురిసిపోతుంది. ఈ విషయాలపై మాట్లాడుతూ నాకు బాగా గుర్తుండి పోయిన విషయమేమిటంటే ఒక రోజు నేను నా టీమ్ డ్రెసింగ్ రూమ్‌కి వెళ్లాను. అప్పుడో క్రికెటర్ మా డ్రెసింగ్ రూమ్‌కి వచ్చిన తొలి మహిళ మీరేనన్నప్పుడు ఆశ్చర్యపోయాను. నాకో మంచి ఎనర్జిటిక్ టీమ్ దొరికింది. ప్రతి ఒక్కరిలోనూ గెలవాలనే తపనుంది. యువ జట్టుకు యాజమానురాలైనందుకు సంతోషం. నా టీమ్‌పై పెట్టిన డబ్బు నా కష్టార్జితం. ఎవరి దగ్గర అప్పు చెయ్యలేదు. నాకు ఆకాశమే హద్దు. దేవుడు ఆరోగ్యం ఇవ్వాలే కానీ ఏదైనా సాధిస్తాను. ఇండస్ట్రీలో గాడ్ ఫాదర్స్ లేక పోయినా కష్టపడి ఈ స్థాయికి వచ్చానంది.

అప్పుడే పెళ్లా?



తెలుగులో పది చిత్రాలకు పైనే నటించినా ఇతుకమ్మ చిత్రంతో సింధు తులానికి మరో చిత్రంలో రానంత పేరొచ్చింది. ఈ చిత్రంలో సన్నివేశ అనుగుణంగా నటించను కన్నడ తెలుగు గూడా నేర్చుకొంది. ఈ విషయాలను వివరిస్తూ నేను ముంబాయిలో పుట్టాను. ఇంగ్లీషు మీడియంలో చదువు కొన్నాను. పరిశీలించే గుణాన్ని దేవుడిచ్చాడు. ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పరిశీలిస్తాను. అంతే త్వరగా ఆకళింపు చేసుకొంటాను. ఇతుకమ్మ చిత్రం నాకు మంచి ఆత్మ సంతృప్తిని ఇచ్చింది. గ్లామర్ చిత్రాలకు మనం చేయదగిన హోమ్ వర్క్ పెద్దగా వుండదు. సింధు తులాని అంటే శపేమని నాలుగు సినిమాల పేర్లు చెప్పి అందులో నటించిన అమ్మాయేనా? అని అడిగితేచాలు నా సినీ జన్మ ధన్యమై నట్టే భావిస్తానంది. ప్రేమలో పడ్డారా అంటే, ఇంతవరకు లేదండీ. నేను జీవితంలో సాధించాల్సినవి చాలా వున్నాయి. అందుకే పెళ్లి విషయం మా వాళ్లకే వదిలేశాను.

మంచి పాత్రలివ్వండి!



తమిళ చిత్రం 'పరుత్తి వీరన్' లో నటనకు గాను ప్రియమణిని జాతీయ స్థాయిలో ఉత్తమనటిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తూహించని ఈ అవార్డును ప్రియమణి పుట్టినట్టివ్వలేదు తోంది. ఈ విషయమై స్పందిస్తూ జీవితంలో కొన్ని క్షణాలు అపురూపమైనవి. మర్చిపోలేనివి. ఎవరో ఏదో అనుకుంటారని మనసులోని మాటను దాచుకొని కూర్చోదు పరుత్తి వీరన్‌లో హీరోయిన్ ముత్తళగి. నేను అంతే. ఆ సినిమాను జీవితంలో మర్చిపోలేను. మంచి కథ, మంచి పాత్ర అనిపించాలే గానీ... భవిష్యత్తులోనూ అలాంటి పాత్రలు చేయను వెనుకాడనంది. ప్రియమణి తెలుగులో ఎవరే అతగాడు, పెళ్లైనకొత్తలో, టాస్, యమదొంగ, నవ వసంతం చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం హీరామ్‌లో కళ్యాణ్ రామ్ సరసన, మరో చిత్రంలో నితిన్ ప్రక్కన నటిస్తున్నది.

గ్లామరంటే గలీజు కాదు!



తెలుగు చిత్రాల్లో బిజీ హీరోయిన్‌గా ఛార్మిని చెప్పుకోవచ్చు. '16డేస్' షూటింగ్‌గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడింది. మంత్ర చిత్రం తర్వాత తరహా మార్చుకొన్నట్లుందే అంటే; నేను మొదటి నుంచి గ్లామర్ తరహా పాత్రలే చేస్తున్నాను. అనుకోకుండా ఒక రోజు, మంత్రలో అభినయ ప్రాధాన్యం వున్నవి చేశా. నా దృష్టిలో కథానాయకలకు గ్లామర్ పాత్రలు తప్పనిసరి. నేను గ్లామర్‌కు దూరం కాలేదు... కాను. గ్లామరంటే అశ్లీలం అనే అపోహ వుంది. ఇది తప్పు. హీరోయిన్లు చుడీదార్, షార్ట్ వేసుకొన్నా, చీరకట్టినా కథరీత్యానే. దీనిలో అశ్లీలం ఏముంది. నా డ్రీమ్ క్యారక్టర్ నిన్నే పెళ్లాడతాలో టబు చేసిన తరహా పాత్రని భవిష్యత్తులో పోషించాలని భావిస్తున్నట్లు తన మనస్సులో మాట చెప్పింది.

కడుపుబ్బా నవ్వను రెడీనా!



దేవదాసు, జగడం చిత్రాల్లో నటించిన హీరో రామ్ ముచ్చటగా మూడవ చిత్రం 'రెడీ'లో హాస్యానికి పెద్ద పీట వేశారు. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నెరపిన శ్రీను వైట్ల గతంలో తాను తీసిన 'ఢీ' చిత్రం మాదిరి బోలెడన్ని హాస్యసన్నివేశాలకదంబంతో 'రెడీ'ని లాగించేశాడు. దీనికి తోడు యువతకు కావాల్సిన ప్రేమ, పాటలు, ఫైట్స్ కాస్త ఉత్కంఠతకు కర్నూలు ఫ్యాక్షనిజాన్ని జతచేశాడు. చివరకు అన్ని పాత్రలు హాస్యాన్ని పండించను పోటీ పడతాయి. ఈ రేసులో బ్రహ్మానందం, సునీల్, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, ఎం.ఎస్.నారాయణ తోపాటు నాజర్, కోటశ్రీనివాసరావు, జయప్రకాష్‌రెడ్డిలు నువ్వా, నేనా అన్నట్లు నటించారు. చిట్టినాయుడు పాత్ర పోషించిన బాలనటుడు హాస్యాన్ని బాగా పండించాడు. ప్రధమార్ధమంతా హీరోయిజం ప్రదర్శించను కొన్ని నన్నివేశాలు సృష్టించి; దడబడలతో విరామం వరకు చిత్రాన్ని లాక్కొచ్చిన దర్శకుడు ద్వితీయార్ధంలో హాస్యాన్నే పూర్తిగా ఆశ్రయించాడు.

వీకెండ్ ఎంజాయ్ చేయను హైదరాబాద్‌కు బయలుదేరిన ధర్మవరపు సుబ్రహ్మణ్యం ఫ్యాక్షనిస్టుల చేతికి చిక్కడం, ఎంఎస్‌నారాయణ, హీరోయిన్ ఎత్తుకొన్న కుక్క మధ్య సంభాషణల సన్నివేశం, సాగర సంగమంలో కమలహాసన్ మద్యం సేవించి చేసే నృత్యాన్ని పోలిన దాన్ని సునీల్ చేయడం, హీరో క్రిష్, స్నైడర్‌మాన్‌గా ప్రత్యక్షమయ్యి చిట్టినాయుడు భరతం పట్టడం, చికాగో సుబ్బారావు, డల్లాస్ నాగేశ్వరరావులుగా నాజర్, తనికెళ్ల భరణి నటన, గెటప్పులు మార్చి కోట శ్రీనివాసరావు, జయప్రకాష్ రెడ్డిలు కామెడీలో భాగస్తులు కావడం, వీరందరి సమన్యయ కర్త మెక్‌డోవెల్ మూర్తి పాత్రలో బ్రహ్మానందం అదర గొట్టేశాడు.

గోపీమోహన్, కోన వెంకట్, కలసి ఈ చిత్రానికి కథ వ్రాసినా, మాటలు మాత్రం కోన వెంకట్ వ్రాశాడు. హాస్యంలో ఎక్కడా అపహాస్యపు మాటలు దొర్లకుండా జాగ్రత్త పడిన తీరును అభినందించాల్సిందే. పాడి పాడి డైలాగులు వ్రాయడంలో పేరు గాంచిన వెంకట్ హీరోయిన్, హీరోతో చెప్పే కీప్ ఇన్ టచ్, తొక్కలో నడుం... ఎక్కడ కావాలంటే అక్కడ పట్టుకో డైలాగులు సన్నివేశపరంగా బాగా కుదిరాయి. దేవిశ్రీప్రసాద్ సంగీతం రెడీ'లో పదునుగా లేదు. ఆయన సంగీతం కూర్చిన నా పెదవులు నవ్వితే, ఓమ్ నమస్తే బోలో పాటలు మాత్రం బాగున్నాయి. అదవి అందాల తోపాటు విదేశీ అందాల చిత్రీకరణలో ప్రసాద్ కెమెరా తడబడింది. పీటర్ హెయిన్స్ సమకూర్చిన యాక్షన్ సన్నివేశాలు పరవాలేదు. సుచిత్ర, ప్రేమ రక్షిత్ డ్యాన్సుల్లో ఊపులేదు. హీరో రామ్ ఈ చిత్రంలో మొదటి నుంచి చివరి వరకు ఉత్సాహంగా చందు పాత్ర పోషిస్తే, హీరోయిన్ జెనీలియాలో ఆ ఊపు కనపడదు. కాస్త గ్లామర్ వుండే మరో హీరోయిన్ అయితే ఈ చిత్రం మరింత రక్తి గట్టేదనవచ్చు.

చిత్రకథలోనికి వెళ్తే ఆర్ఎస్ బ్రదర్స్ వ్యాపారసంస్థ నిర్వాహకులు రఘుపతి(నాజర్), రాఘవ(తనికెళ్ల భరణి)ల కుటుంబంలోని అమ్మాయి తమన్నా, నవనీత్‌లకు ప్రేమ పెళ్లి

అల్లూరు రహీం

చేస్తాడు రాఘవ కుమారుడు చందు (రామ్). దీంతో చందును ఇంట్లో నుంచి తరిమేస్తారు ఆ కుటుంబ సభ్యులు. ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదివే చందు, తన స్నేహితుడు ప్రేమ కోసం పోరాటున పెళ్లి మండపం నుంచి పూజ(జెనీలియా)ను కిడ్నాప్ చేస్తాడు. పూజ, కర్నూలు ఫ్యాక్షనిస్టులు పెద్దినాయుడు(కోటశ్రీనివాసరావు), చిట్టినాయుడు (జయప్రకాష్‌రెడ్డి)ల మేనకోడలు. దీంతో ఫ్యాక్షనిస్టుల అనుచరులంతా చందు, పూజల వెనుకబడతారు. ఛేజింగుల మధ్య నల్లమల అడవులకు చేరిన చందు, పూజల మధ్య ప్రేమ అంకురిస్తుంది. వాస్తవానికి పూజ అమెరికా అమ్మాయి. తల్లితండ్రులు చనిపోవడంతో ఇండియా వచ్చి మేనమామల స్పర్శల మధ్య నలిగి పోతుంది. వీరి నుంచి పూజను రక్షించను తన ఇంటికి పంపుతాడు చందు. అక్కడ ఆమె అందరి అభిమానం పొందుతుంది. శ్రీశైలం మల్లన్న దర్శనానికి రఘుపతి కుటుంబంతో కలసి వెళ్లిన పూజను బలవంతంగా తీసుకవెళ్తారు పెద్ది నాయుడు మనుషులు. పెద్దలను ఒప్పించే పెళ్లి చేసుకోవాలని ఫ్యాక్షనిస్టుల ఇళ్లలో ప్రవేశానికి వారి ఆడిటర్ మెక్‌డోవెల్ మూర్తి (బ్రహ్మానందం) సహకారాన్ని చందు తీసుకుంటాడు. తన తల్లితండ్రులు, కుటుంబ సభ్యులను అమెరికా బిలియనీయర్లు చికాగో సుబ్బారావు, డల్లాస్ నాగేశ్వరరావు పాత్రల్లో కర్నూలు పల్లెల్లో దించుతాడు. స్నేహంతో వారు వీరైనట్లు పూజను తమ కొడుకులకిచ్చి పెళ్లి చేయాలనుకొన్న ఫ్యాక్షనిస్ట్ మామల్లో మానవత్వపు బీజాలు పుట్టుకొస్తాయి. పూజ, చందుల పెళ్లిని వాళ్లే దగ్గరుండి ఘనంగా చేయడంతో చిత్రం ముగుస్తుంది.

సోనియాగాంధీ రాకతో కృష్ణపట్నానికి ముస్తాబు!

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ జూలై నెలలో జిల్లాలోని కృష్ణపట్నం పోర్టుకు రానున్నారు. పోర్టులో నిర్మాణం జరుగుతున్న బెర్తులను ప్రారంభించడంతోపాటు కృష్ణపట్నం సమీపంలో నిర్మించబోయే అల్ట్రామెగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. సోనియాగాంధీ పర్యటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు అధికారికంగా ఉత్తర్వులు అందక పోయినా రేపో మాపో వస్తాయన్న నమ్మకంతో అధికార యంత్రాంగం సోనియాగాంధీ

కృష్ణపట్నం పోర్టు ప్రారంభోత్సవానికి సాక్షాత్తూ సోనియాగాంధీనే తీరలి రానుండడంతో అభివృద్ధి పనులు ఊపందుకొన్నాయి.

వర్యటనకు ఏర్పాట్లలో నిమగ్నమై వున్నారు. ఈ సందడి కృష్ణపట్నం పోర్టు సందర్శించిన 'జమీన్‌రైతు' విలేకరుల కంటబడింది.

అందరి దృష్టి నెల్లూరుపైనే!

మొలగొలుకుల పంటకు పేరు గడించిన మన జిల్లా ప్రస్తుతం పలు పరిశ్రమల పెట్టుబడులకు కేంద్ర బిందువై దేశ, విదేశాల దృష్టిని సైతం ఆకర్షిస్తున్నది. సహజ సిద్ధమైన, మానవ నిర్మితమైన మౌళిక సదుపాయాలు దీనికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. చెన్నై - కోల్‌కత్తాలను కలిపే జాతీయ రహదారి, దేశంలోని వివిధ ప్రాంతాలతో అనుసంధానమైన రైలు మార్గం నెల్లూరు నగరానికి చేరేందుకు ప్రధాన రవాణా సౌకర్యాలుగా వుపయోగపడుతున్నాయి. 169 కిలోమీటర్ల పొడవైన కోస్తా తీరంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన షార్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం మన జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.

దీనిని మరింత ఇనుమడింపచేస్తూ ప్రపంచ దేశాలను వాణిజ్య పరంగా కలిపే కృష్ణపట్నం పోర్టు జిల్లా పారిశ్రామిక ప్రగతికి ప్రధాన చోదక శక్తిగా మారిందనవచ్చు. దేశంలోని అతిపెద్ద నగరాలలో ఒకటిగా పిలిచే చెన్నై జిల్లాకు సరిహద్దు కావడం వల్ల కూడా వాణిజ్య పరంగా ముడి పదార్థాలు, మార్కెటింగ్ సదుపాయాలు సమకూర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది. అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గరలో వుండడం, సోమశిల, కండలేరు జలాశయాలు, విస్తారమైన నీటి వనరులు కూడా పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో దోహద పడుతున్నాయి. ఆహార, వాణిజ్య పంటలకు అనుకూలమైన నాలుగు లక్షల ఎకరాల సారవంతమైన భూమి వుంది.

ఈ భూములలో వరి, చెరకు, పప్పుదినుసులు, నిమ్మ, మామిడి పంటలు పండిస్తుంటారు. ఇవి గాక అందుబాటులో వున్న మైకా, ఫెల్స్‌ఫార్, సిలికా, వెర్మిక్యూలైట్ వంటి ఖనిజాలతో పాటు ప్రకాశం జిల్లాలోని గ్రానైట్ కూడా జిల్లాలోని పరిశ్రమలకు ప్రధాన ముడి సరుకుగా వుపయోగపడుతున్నది.

బొగ్గు దిగుమతి కానుంది

కృష్ణపట్నం పోర్టు ద్వారా ఎగుమతి అవుతున్న ఇనుపఖనిజం, త్వరలో దిగుమతి కానున్న బొగ్గు కూడా పరిశ్రమలకు ఉత్పత్తిలో ప్రధాన వనరు కానుంది. అంతర్జాతీయస్థాయిలో విద్యా, వైద్య సౌకర్యాలు కలిగివుండడం వల్ల జిల్లా పారిశ్రామికవేత్తలకు, పనిచేసే వారికి సౌకర్యవంతమైన గమ్యంగా మార్చాయి. త్వరలో కృష్ణపట్నం వరకు నెల్లూరు నుంచి నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే వెంకటాచలం నుంచి సర్వేపల్లి మీదుగా రైల్వేలైన్ నిర్మాణం, నాలుగులైన్ల రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయి. నెల్లూరు కృష్ణపట్నం నాలుగులైన్ల రహదారి నిర్మాణం జరిగితే సమీప గ్రామాలు కూడా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతాయి. ముత్తుకూరు మండలంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రజల నుంచి ప్రభుత్వం తీసుకున్న భూములకు ఎకరాకు ఏడు లక్షల రూపాయల వరకు నష్టపరిహారం కూడా చెల్లించడంతో రైతులు ఆర్థికంగా స్థిరపడ్డారు.

వేలాది మందికి ఉపాధి!

జిల్లాలో చిల్లకూరు, నాయుడుపేట, తడ, కొడవలూరు మండలాలతో పాటు ముత్తుకూరు మండలం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే దిశగా అడుగులు వేస్తున్నాయి. కృష్ణపట్నం సమీపంలో ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంటు కంపెనీ 1600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని 8,300 కోట్ల రూపాయల పెట్టుబడితో, రిలయన్స్ కంపెనీ ఆధ్వర్యంలో 4000 మెగా వాట్ల పవర్ ప్రాజెక్టును 2000 కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించనున్నారు. పై రెండు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నిర్మాణం పూర్తయితే దాదాపు వెయ్యిమంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది.

ఇవే కాకుండా కృష్ణపట్నం పోర్టు కంపెనీ నేతృత్వంలో 2000 కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న ఇండస్ట్రీయల్ పోర్టులో 500 మందికి, 350 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఇంటర్నేషనల్ లెదర్ పార్కులో వెయ్యి మందికి ఉపాధి లభించే అవకాశం వుంది. కృష్ణపట్నం పోర్టుతో పాటు చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామంలో 5,200 కోట్ల రూపాయల పెట్టుబడితో 540, 700 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇవి రెండు ప్రారంభమైతే దాదాపు 1300 మంది ఉపాధి దొరుకుతుంది. జిల్లాలో 40,150 కోట్ల రూపాయల పెట్టుబడులతో 13 మెగా ప్రాజెక్టులు ప్రత్యేక ఆర్థికమండళ్లలో ఏర్పాటు కానున్నాయి.

ఈ ప్రాజెక్టులు పూర్తయితే దాదాపు లక్షా 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం వుంటుంది. జిల్లాలో నిరుద్యోగ సమస్య కొంత మేర పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే తడ మండలం మాంబట్టు ప్రాంతంలో అపాచి బూట్ల తయారీ కంపెనీ ప్రారంభించి మూడు వేల మందికి ఉపాధి కల్పించారు. చిల్లకూరు మండలం చింతవరం సమీపంలో శ్రీలంకకు చెందిన మాస్ హోల్డింగ్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం జరుగుతుంది. ఇది పూర్తయితే ఐదు వేల మందికి ఉపాధి లభిస్తుంది.

నింగిని తాకుతున్న భూముల ధరలు

పరిశ్రమల ఏర్పాటుకు ఒక ప్రక్క విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతుండగా, మరోప్రక్క పరిశ్రమల ఏర్పాటు చేసే ప్రాంతాలలో భూముల ధరలు కోట్ల రూపాయలు పలుకుతున్నాయి. ముత్తుకూరు మండలంలో కృష్ణపట్నం సమీపంలో పోర్టు, రెండు థర్మల్ పవర్ స్టేషన్ల నిర్మాణం ప్రారంభమైతే వీటిలో పని చేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో సిబ్బంది తరలి వచ్చే అవకాశం వుంది. ఈ పరిశ్రమలను దృష్టిలో వుంచుకుని అపార్టుమెంట్ల నిర్మాణం చేపట్టే దిశగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు కొనుగోలు చేస్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటయ్యే ప్రాంతాలలో అభివృద్ధి ఏ మాత్రం కానరాకపోయినా భూముల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు రియల్ వ్యాపారులు. పైనాపురం, అనంతపురం, పిడతాపోలూరు, బ్రహ్మదేవి పరిసర గ్రామాలలో ఎకరా భూమి కోట్ల రూపాయలకు పైగా ధర పలుకుతుంది. కేవలం అగ్రిమెంటు స్టాంపు పేపర్ మీదనే కొనుగోలు, విక్రయాలు జరిగిపోతున్నాయి. కోటి రూపాయలకు కొనుగోలు చేసిన భూమి నెల తిరగక ముందే కోటి 10 లక్షలకు ధర పలుకు

తరువ 14వ పేజీలో



కృష్ణపట్నం రేవులో లంగరేసిన ఓడ.



ఓడ రేవులో చురుకుగా సాగుతున్న పనులతో సందడి.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



శ్రీ చిల్ల కోటేశ్వర రావు
S.I.
Prohibiti on & Excise Station
Buchireddypalem.



శ్రీ దారా పుల్లయ్య
హెడ్ కానిస్టేబుల్
Prohibition & Excise Station
Buchireddypalem.

38 సంవత్సరాలుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో వివిధ హోదాలలో పనిచేసి ఎస్.ఐ గా పదవీ విరమణ చేస్తున్న శ్రీ చిల్ల కోటేశ్వరరావు గారికి మరియు హెడ్ కానిస్టేబులుగా పదవీ విరమణ చేస్తున్న శ్రీ దారా పుల్లయ్య గారికి సందర్భంగా వారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకొంటూ.

యస్.వి. వసంతరావు Circle Inspector
Prohibition & Excise Station
Buchireddypalem Circle.

మరియు సిబ్బంది

Space Donated by బుచ్చిరెడ్డిపాళెం సర్కిల్, మద్యం షాపుల యజమానులు

ఇదెక్కడి గూండాగిరి

16వ పేజీ కొరవ

లావాదేవీలు వున్నాయి కాబట్టి, వారి ద్వారా ఒత్తిడి తెచ్చారు. మేయర్ కుమార్తె హైదరాబాద్‌లో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. హైదరాబాద్ బ్రాంచ్‌లలో వుండే అకౌంట్‌ల వివరాలు తాము ఇవ్వలేమని బ్యాంక్ అధికారులు నిస్సహాయత వ్యక్తం చేయడంతో, అదే మాగుంట వారి ద్వారా హైదరాబాద్‌లో బ్యాంక్ మీద ఒత్తిడి తెచ్చారట.

ఈలోగా శివకుమార్‌రెడ్డి అనే వ్యక్తి కూడా మేయర్‌కు ఖర్చులకు సహాయం చేశాడని తెల్సిందట. ఆ పేరుతో కార్పొరేషన్‌లో ఏదైనా బిల్డింగ్ ప్లాన్‌లు వున్నాయేమో వెతకమని సిటీ ప్లానింగ్ అధికారి ధనుంజయరెడ్డి తన సిబ్బందిని పురమాయించారు. ఏదీ దొరకలేదు. ఒక రోజంతా వెతికిన తర్వాత, ఈ శివకుమార్‌రెడ్డి అనే వ్యక్తి బెంగుళూరులో బిల్డర్ అని తేలిందట. దానితో అతడి బంధువులు, స్నేహితులు ఎవరు అన్న ఆరా తీయడం మొదలు పెట్టారు. ఆ తర్వాత, వీరే వరూ కాదు, తెలుగుదేశం నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి మేయర్‌కు ఆర్థిక సహాయం చేశాడన్న నిర్ధారానికి వచ్చారట. రమణారెడ్డికి నెల్లూరులో ఇల్లు లేదు. ఇళ్ల నిర్మాణం ఏదీ జరగడం లేదు. దానితో ఏమీ చేయలేక ఉక్రోషంతో వూగి పోతున్నారు ఎమ్మెల్యే అనుచరులు.

ఏమిటీ దుర్మార్గం? ఏమిటీ దౌర్జన్యం? తనను తానేమైనా నెల్లూరు గూండాగా, రౌడీగా భావిస్తున్నాడా ఎమ్మెల్యే? తన మాట కాదనే వారు, తన వ్యతిరేకులతో స్నేహం చేసే వారు నెల్లూరులో బ్రతకడానికి లేదన్న దుర హంకారం ఆయన తలకెక్కిందా? మేయర్‌కు ఎవరైనా సహాయం చేయడం నేరమా? అందుకు ఇళ్లు కూలగొడతారా? బ్యాంకులకు వెళ్లి వ్యక్తిగత అకౌంట్ల ఆరా తీస్తారా? ఎక్కడో దూరంగా ఉద్యోగాలు చేసుకునే ఆడపిల్లల వ్యవహారాలలో జోక్యం చేసుకొంటారా? తనను ఏమనుకొంటున్నాడు వివేకానందరెడ్డి? ఇంత పెద్ద నగరంలో తనను అడిగేవాడు, తన నీచపు పనులకు అభ్యంతరం చెప్పేవారు లేరనుకొంటున్నాడా? ఐసిఐసిఐ బ్యాంక్ అధికారులకు బుద్ధెట్లా లేకుండా పోయింది? రాజకీయ పలుకుబడి ప్రయోగిస్తే, తమ బ్యాంక్‌తో లావాదేవీలు నడిపేవారి వ్యక్తిగత ఆర్థిక వివరాలు బయట పెట్టేస్తారా? ఇటువంటి తప్పుడు పనులకు పాల్పడితే, ఇక ఆ బ్యాంక్‌లో ఎవరైనా ఎట్లా తమ లావాదేవీలు నిర్వహించగలుగుతారు? వ్యక్తుల ప్రైవేట్ జీవితాలకు పేరున్న బ్యాంక్‌లు సైతం అపకారం చేయబూనడం అత్యంత దుర్దుష్కరం. వారీ తప్పు చేసి వుంటే, సంబంధితులందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పడం కనీస మర్యాద.

మొత్తం మీద మేయర్ వ్యవహారంలో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి పోకడ సహించరాని రీతికి చేరుకొంటున్నది. ఆమెకు షోకాజ్ నోటీసు ఇవ్వడానికి ప్రభుత్వానికి చట్టం ప్రకారం హక్కు వుంటే, దాన్ని కోర్టులో సవాల్ చేయడానికి ఆమెకు రాజ్యాంగం ప్రకారం హక్కు వుంది. తనకు అన్యాయం జరిగిందనుకొన్నప్పుడు, న్యాయ స్థానాలను ఆశ్రయించడం నేరమా? అందుకు కూడా ఎమ్మెల్యే అనుమతి కావాలా? న్యాయ పోరాటంలో ఆమెకు సహకరించే వారందరూ ఆయనకు శత్రువులా? వారి వ్యాపారాలు, జీవితాలను ఇబ్బంది పెట్టే అధికారం ఆయనకు ఎవరిచ్చారు? ఆయనకు సరే అధికార మదం తలకెక్కి కన్ను మిన్ను కానరాకుండా వుంది, కార్పొరేషన్ అధికారులకైనా విజ్ఞత అవసరం లేదా? నెల్లూరు నగరంలో ఎన్ని అపార్టుమెంట్ భవంతులు నిర్మాణంలో లేవు? వాటిలో ఎన్ని నిబంధనలకు అనుగుణంగా వున్నాయి? ప్లాన్ ఉల్లంఘన జరిగిన భవంతులన్నిటి పైనా సిటీ ప్లానింగ్ అధికారి ధనుంజయరెడ్డి ఇదే రీతిలో చర్య తీసుకొంటున్నాడా? తనకు లంచం ముట్ట చెప్తే, నది రోడ్లో ఇళ్లు కట్టుకొంటున్నా చూస్తూ వూరుకోవడం ఆయనకు అలవాటు. ఆ అవినీతి మూటల భద్రత కోసం ఎమ్మెల్యే కాళ్లకు మొక్కి, నెత్తిన నీళ్లు చల్లుకొంటూ వుంటాడాయన. కమీషనర్ సంగతి జగద్విదితం. ఎసిబి కేసులతో సహా ఆయన చరిత్ర సమస్తం అవినీతి మయం. అందువల్లనే వారు అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తుతున్నారు.

ఇటువంటి దుర్మార్గాలను, దుర న్యాయాలను ప్రజలు చూస్తూ వూరుకొంటారనుకోవడం ఎమ్మెల్యే గారి భ్రమ. సినిమాలలో చూపించినట్లు రాజకీయవాదులను కర్రలు, కాగడాలు చేతబూని తరిమే పరిస్థితులు వుండక పోవచ్చు. కానీ బ్యాలెట్‌పెట్టెలో మాత్రం ప్రజాగ్రహం వ్యక్తమై తీరుతుంది. అన్ని పాపాలకు అక్కడే పరిహారం చెల్లించి తీరాల్సిన రోజు ఎంతో దూరం లేదు.

ఎదురు దెబ్బ

4వ పేజీ కొరవ

వేసి, మేయర్ పదవినే అవమానించారని; వీటన్నిటినీ పరిశీలించి చూస్తే, మేయర్ తొలగింపుకు ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయం తీసుకున్నదని అర్థమౌతున్నదని సవివరంగా తన వాదన విన్పించారు సీనియర్ న్యాయవాది ఎస్.రామచంద్ర రావు గారు.

మేయర్ వేసిన కేసులో ప్రభుత్వంతో పాటు, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డిని కూడా ప్రతివాదిగా పేర్కొన్నారు. అయితే ఎందువల్లనో ఆయన తరపున న్యాయవాదులు హైకోర్టులో తమ వాదనలు విన్పించలేదు. మౌనంగా వుండి పోయారు.

వాదనలన్నీ విన్న న్యాయమూర్తులు తీర్పు రిజర్వులో పెడుతున్నట్లు ప్రకటించారు. ఆ తీర్పును ఈ రోజు (26తేది) ఉదయం ప్రకటించారు. మేయర్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసు మీద ప్రభుత్వం తదుపరి చర్యలు ఏవీ తీసుకోకూడదని ఆదేశించింది న్యాయస్థానం. చట్టంలోని సెక్షన్ 679ని సవాలు చేస్తూ మేయర్ వేసిన వ్యాజ్యాన్ని కూడా అనుమతిస్తున్నట్లు ప్రకటించి, కేసును జులై 21తేదికి వాయిదా వేశారు.

ఈ తీర్పు ఫలితంగా మేయర్ తొలగింపు ప్రక్రియ నిల్చి పోతుంది. చట్టం చెల్లుబాటుపై న్యాయస్థానం ఒక నిర్ణయానికి వచ్చే వరకు మేయర్‌పై ఎటువంటి చర్యలూ తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. పై పెచ్చు ఇప్పుడు ఇచ్చింది మధ్యంతర తీర్పు మాత్రమే కాబట్టి, దీనిపై హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్లే అవకాశం కూడా వుండదు. కేసు పరిష్కారం అయ్యే వరకు వేచి వుండడం మినహా ఎవరు చేయగల్గింది ఏదీ లేదు.

మొత్తం మీద నెల్లూరు కార్పొరేషన్ రాజకీయాలను కీలక మలుపు తిప్పింది హైకోర్టు తీర్పు. పులిమి శైలజను మేయర్ స్థానం నుంచి తొలగించి, తనకు ఇష్టురాలైన భానుశ్రీని కూర్చోబెట్టాలని ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి కన్న కలలు కల్లలై పోయాయి. అందుకోసం గత రెండున్నరేళ్లుగా ఆయన మేయర్‌ను పెట్టిన బాధలు, చేసిన అవమానాలు అన్నీ ఇన్నీ కావు. కాంగ్రెస్ కార్పొరేటర్ల చేతనే ఆమెను నానా హింస పెట్టారు. కౌన్సిల్ సమావేశాలు జరగకుండా అల్లరి చేయడంతో పాటు, ఒక సమావేశంలో ఆమెను కార్పొరేటర్లు చుట్టు ముట్టి, చీర లాగి, స్పృహ తప్పి పడిపోయే రీతిలో నీచంగా ప్రవర్తించారు. ఆమె మీద ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపోయినా, చట్టానికి విరుద్ధమైన పని ఏదీ ఆమె చేయక పోయినా, ఆమె తొలగింపుకు ఎటువంటి ఆధారాలు లేవని మునిసిపల్ ఉన్నతాధికారులు నెత్తి నోరు బాదుకుని అభ్యంతరం చెప్పినా విన్పించుకోకుండా, ముఖ్యమంత్రి మీద ఒత్తిడి తెచ్చి, తొలగింపుకు షోకాజ్ నోటీసు జారీ చేయించారు. మేయర్‌కు ఎవరు ఏ రూపంలో సహాయం చేసినా, మర్యాద కోసం మాట్లాడినా సరే, వారిని తన శత్రువులుగా భావించి, వారిని నానా బాధలు పెట్టారు. కట్టుకున్న ఇళ్లను సైతం కూల్చించి వేశారు. ఇప్పుడా ప్రయత్నాలు, ప్రహసనాలన్నిటికీ బ్రేక్ పడి పోయింది. ఆయన జీర్ణించుకోలేని పరిణామం ఇది. అయితే నెల్లూరు ప్రజలు మాత్రం దీనిపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. తీర్పు వార్త టివి ఛానళ్లలో రాగానే, నగరంలోని అన్ని వీధులలో పండుగ వాతావరణం నెలకొనడం విశేషం. సింహపురి మహిళలంతా నరకాసురుడి మీద విజయం సాధించిన సత్యభామల వలె ఆనంద పడుతున్నారు. గౌరవ మర్యాదలకు, నాగరికతకు, నాజూకుతనానికి పేరు పొందిన నెల్లూరు నగరంలో గౌరవనీయ స్థానంలో వున్న ఒక మహిళ పట్ల రాజకీయవాదులు సభ్యత సంస్కారాలు విస్మరించి ప్రవర్తించడం ప్రతి మహిళలోనూ ఆవేదన రగిలిస్తున్నది. అందువల్లనే ఈ తీర్పును తమందరి విజయంగా భావిస్తున్నారు నెల్లూరు మహిళలు.

పెద్ద చేప

9వ పేజీ కొరవ

దాడి చేశారు. ఇదే సమయంలో చెన్నైలో వున్న ఆయన బావమర్ది ఇంటిపైనా దాడులు చేశారు. రెండు అపార్టుమెంటులు దయాకర్‌రెడ్డి భార్య పేరిట, నగరంలో ఎనిమిది ఖరీదైన ఇంటి స్థలాలు, కోటి రూపాయలు విలువచేసే వ్యవసాయ భూమి, 75 లక్షల రూపాయల బంగారు నగలు, కారు, ఇతర ఆస్తులకు సంబంధించిన పత్రాలను ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. ఎసిబి అధికారులు అరెస్ట్ చేశాక తనకున్న పలుకుబడితో ఆర్గ్యం బాగోలేదన్న కుంటిసాకుతో దయాకర్‌రెడ్డి ఆసుపత్రిలో చేరి పంచలనం సృష్టించాడు.

ప్రభుత్వ కార్యాలయాలు

6వ పేజీ కొరవ

యోగంగా వున్నాయి. అక్కడకు ఈ ఊట చెరువుల విభాగం డివిజన్ కార్యాలయాన్ని, రెగ్యులర్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఇక్కడకు మార్చినట్లయితే ప్రతి ఏటా అద్దె రూపంలో చెల్లించే యాభైవేల రూపాయలు అదా అవుతాయి. మంత్రి రాజ్యలక్ష్మమ్మ ఇప్పటికైనా చొరవ తీసుకొని నియోజకవర్గంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకైనా సొంత భవనాలు నిర్మించకల్గితే మంచిది.

మూగజీవాల రోదన

6వ పేజీ కొరవ

మనసు చలించిన స్థానిక రైతు రేవళ్ళ శివకోటారెడ్డి హైకోర్టులో కేసు వేశాడు. స్పందించిన న్యాయస్థానం దొరువుకు హద్దులు ఏర్పాటు చేసి 1.64 ఎకరాలను యధాతధంగా వుంచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో చర్యలు చేపట్టి హద్దులు ఏర్పాటు చేయాల్సిన రెవిన్యూ అధికారులు ఆ ఆదేశాలు తమకు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో దొరువు ఆక్రమణల చెరలోనే వుంది. జిల్లా అధికార యంత్రాంగమైనా స్పందించి దొరువును ఆక్రమణదారుల నుంచి విడిపించకపోతే నోరులేని జీవాల శాపం తగలడం ఖాయం.

దేవేంద్రగౌడ్

4వ పేజీ కొరవ

ప్రజా గాయకుడు గద్దర్ సైతం ఈ పరిణామం పట్ల సానుకూలత చూపడం గమనార్హం.

మొత్తం మీద దేవేంద్ర గౌడ్ అటు తెలుగుదేశం పార్టీని, ఇటు టిఆర్ఎస్‌ను తత్తర పెడుతున్నాడు. ఒకరకంగా చెప్పాలంటే టిడిపి కంటే, టిఆర్ఎస్ దీని వల్ల ఎక్కువ నష్టపోయే సూచన కన్పిస్తున్నది. ఇప్పటికే మూడు పార్టీలతో అయోమయంగా వున్న తెలంగాణా రాజకీయ వాతావరణంలో నాలుగవ పార్టీగా రంగ ప్రవేశం చేసి, మరింత గందరగోళం సృష్టిస్తున్నాడు దేవేంద్రగౌడ్. రేపటి ఎన్నికలలో దీని ప్రభావం ఎంత, ఎవరికి నష్టం, ఎవరికి లాభం అన్నది నిదానంగా కానీ అర్థం కాదు.

ముఖ్యమంత్రి

4వ పేజీ కొరవ

వుండింది. రామోజీరావు, రాధాకృష్ణల మీదనే కేంద్రీకృతమైంది. ఇప్పుడు సగటు రిపోర్టర్‌లను, సంపాదకులను కూడా హింసించే పోకడ అవలంభించడంతో పత్రికలలో పనిచేసే ప్రతి ఒక్కరూ అసహ్యించుకొంటున్నారు. జాతీయ స్థాయిలో కూడా ఇది ఒక వివాదాస్పద అంశంగా మారుతున్నది. కులదీప్ నయ్యర్ వంటి సీనియర్ పాత్రికేయులు రాష్ట్ర ప్రభుత్వం చర్యను నిరసించారు. ఎడిటర్స్ గిల్డ్ ఖండన విడుదల చేసింది.

ఎన్నికల సంవత్సరంలో పాత్రికే

యులతో ఇంత విస్పష్టంగా కయ్యాలు కొని తెచ్చుకోవడం ముఖ్యమంత్రి చీకటి రాజకీయ తప్పిదమని, కాంగ్రెస్ సీనియర్ నేతలు కూడా బాధ పడుతున్నారు. పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్, హోం మంత్రి జానారెడ్డి, ఆర్థిక మంత్రి కె.రోశయ్య వంటి వారంతా వీరుగా ముఖ్యమంత్రికే తమ నిరసన తెలిపినట్లు వినికిడి. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మెల్యేలు సైతం ఏమంత సంతోషంగా లేరు. కొరివితో తల గోక్కున్నా రన్నది అందరి అభిప్రాయం.

బుచ్చి డీలర్లు

6వ పేజీ కొరవ

సిన్‌ను డీలర్లు, అధికార్లు కలసి బొక్కా రన్నది తేట తెల్లమైంది. కాశీపాళెం, భాజాసగర్, గాంధీసగర్ ప్రాంతాలలోని డీలర్లు పెద్దసంఖ్యలో తెల్ల రేషన్ కార్డులను కల్గి వున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా తహశీల్దార్ విజిలెన్స్ అధికారుల మాటకు దూడా బసవన్నలాగా తలాడించక అక్రమ కార్డుల వ్యవహారంపై విచారణ చేస్తే విషయాలు బయటపడతాయి.

పదోన్నతులు

7వ పేజీ కొరవ

దరు వుద్యోగులు జీతాలు తీసుకొంటూ రాజకీయ నేతల వద్ద తొడిగం చేస్తూ కోట్లకు పడగెత్తిన వారున్నారు. కార్పొరేషన్‌లో పనిచేసే వారి జీతాల కంటే గీతాలెక్కువ కావడం వల్ల ప్రమోషన్ల మిగతా వ్యవహారాలను పట్టించుకోవడం లేదన్నది మరొక వాదన. ఏది ఏమైన కార్పొరేషన్‌లోని ఉద్యోగులకు పదోన్నతులు లేదన్నది వాస్తవం.

ఉక్కు పాదం

9వ పేజీ కొరవ

వైపు వెళ్లను పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అయ్యపరెడ్డిని అరెస్ట్ చేయడం అభినందనీయమే అయినా అధికార పార్టీ అండదండలున్న స్మగ్లర్ల జోలికి పోలేకపోవడం విమర్శలకు దారి తీస్తున్నది.

సోనియా రాక

13వ పేజీ కొరవ

తున్నది. వచ్చే నెలలో యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ ముత్తుకూరు మండలం పర్యటనకు రానుండడం అధిక ప్రాధాన్యత సంతరించుకోవడం వల్ల ఈ ప్రాంతంలోని భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఏర్పడింది.

మత్స్యకారుల కష్టాలు

6వ పేజీ కొరవ

ఆదాలకు విన్నవించుకొన్నా పట్టించుకొనే వారే లేకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివక్షత

6వ పేజీ కొరవ

నష్టపరిహారంతోనే సమస్య మొదలైంది. మొత్తం 46 మంది లబ్దిదారుల్లో కేవలం 8 మందికి మాత్రం 4.15 లక్షలు చెల్లిస్తామని మిగిలినవారికి 2.20 లక్షలు ఇస్తామని పోర్టు యాజమాన్యం చెప్పటంతో లబ్దిదారుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

రుణాల మాఫీతో రైతుల్లో ఆనందం!

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ రుణాల మాఫీ విముక్తి పథకం వల్ల జిల్లాలో 700 కోట్లకు పైగా రుణమాఫీ జరిగింది. రుణమాఫీ పథకాన్ని పూర్తిగా అమలు జరిపేందుకు ఈ నెలాఖరు వరకు గడవునిచ్చింది ప్రభుత్వం. రుణమాఫీ పథకాన్ని పురస్కరించుకుని 23వ తేదీ నెల్లూరు నగరంలో కిసాన్ ర్యాలీ నిర్వహించాలని అధికార పార్టీ ప్రకటించడంతో జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం పట్ల రైతులలో హర్షం వ్యక్తమవుతున్నది. 1997 సంవత్సరం మార్చి 31వ తేది నుంచి 2007 సంవత్సరం మార్చి 31 వరకు మంజూరు చేసిన రుణాలు, 2007 డిసెంబర్ 31 నాటికి బకాయిలు పడి 2008 సంవత్సరం ఫిబ్రవరి 29 తేదీకి చెల్లించని రైతులందరికీ రుణమాఫీ, రుణ విముక్తి పథకం వర్తిస్తుంది. ఈ పథకం అమలు చేసే వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార పరపతి సంఘాలు, పట్టణ సహకార పరపతి సంఘాలు, పట్టణ సహకార బ్యాంకులు రెండు జాబితాలను తయారుచేస్తాయి. వీటిలో ఒకటి రుణమాఫీకి అర్హులైన వారిది, రెండవది రుణ విముక్తికి అర్హులైన వారిది. ఈ జాబితాలలో రైతు భూమి వివరాలు, రుణ మొత్తం, రుణ మాఫీ, రుణవిముక్తి కొరకు ప్రతిపాదించిన పూర్తి వివరాలు వుంటాయి. ఈ జాబితాలను ఈ నెలాఖరకు ఆయా బ్యాంకుల శాఖల నోటీసు బోర్డులో ఏర్పాటు చేసేందుకు బ్యాంకు అధికారులు, సిబ్బంది సిద్ధమవుతున్నారు. రుణమాఫీ పొందిన చిన్న సన్నకారు రైతులకు తిరిగి కొత్తగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని రిజర్వు బ్యాంకు ఉత్తర్వులు జారీ చేసింది.

రుణాలమాఫీని పురస్కరించుకొని నెల్లూరు నగరంలో 23వ తేదీ ఆత్మకూరు బస్టాండ్ నుంచి రైతులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కేంద్రమంత్రి పనబాక లక్ష్మి సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, జడ్పీచైర్మన్ కాకాటి గోవర్ధన్‌రెడ్డి, కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ వాకాటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేసి రుణ మాఫీ పథకం గురించి మంత్రులు, రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రుణమాఫీ పథకంపై పలువురు రైతుల అభిప్రాయాలను సేకరించి దిగువ నిస్తున్నాం. చదవండి.



రుణమాఫీని పురస్కరించుకొని నెల్లూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ సభలో నేతలు.

అభినందనీయం

దేశవ్యాప్తంగా వ్యవసాయ రుణాలు మాఫీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. రుణమాఫీ పథకం అమలు చేయడం వల్ల ఎంతో మంది



చిన్న సన్నకారు రైతులకు విముక్తి కలిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలా జరగడం రైతులు ఎన్నటికీ మరచిపోరు.

వి.రమణయ్య, ఆదుర్తి.

సంతోషంగా వుంది!

కేంద్రప్రభుత్వం వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం ఎంతో సంతోషంగా వుంది. సక్రమంగా వర్షాలు కురవక, పంటలు పండక రుణాలు తీర్చలేని రైతులకు రుణమాఫీ



పథకం ఎంతగానో లబ్ధి చేకూర్చింది. రుణాలు మాఫీ కావడంతో రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించడం అభినందనీయంగా వుంది.

బి.చిట్టెయ్య, యల్లాయపాళెం.

రైతు పక్షపాతి

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు పక్షపాతిగా పరిపాలన సాగిస్తున్నాయి. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. గత పది సంవత్సరాల నుంచి బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించని రైతులకు రుణమాఫీ పథకాన్ని అమలు చేశారు. దీనివల్ల ఎంతో మంది పేద రైతులకు ప్రయోజనం చేకూరింది.



పి.శ్రీనివాసులురెడ్డి, అప్పయ్యకండ్రిగ.

కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతిది

వ్యవసాయ రుణాలు మాఫీ చేయడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుంది. 1997 సంవత్సరం నుంచి 2007 సంవత్సరం వరకు బ్యాంకుల ద్వారా తీసుకొన్న వ్యవసాయ రుణాలు



మాఫీ చేయడంపై రైతులంతా సంతోషంగా వున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనేందుకు రుణమాఫీ పథకాన్ని ఆదర్శంగా తీసుకోవచ్చు.

ఎన్.శంకరయ్య, దొంతాలి.



Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06

ఇదెక్కడి గూండాగిరి

మొదటి పేజీ తరువ

యమని ఆ యజమానులు గగ్గోలు పెడితే, మళ్లీ కట్టుకోండోయ్... అని గద్దించాడట ఎమ్మెల్యే.

చేరిందనే అనుమానంతో అతడి అంగళ్ల మీద విజిలెన్స్, సేల్స్‌టాక్స్ దాడులు జరపమని ఒత్తిడి తెచ్చారు. కార్పొరేషన్



అపార్ట్‌మెంట్ వెనుకవైపు విధ్వంసానికి సాక్ష్యమీ చిత్రం.

ఆ తర్వాత వారి కన్ను ఒక సిమెంటు వ్యాపారి మీద పడింది. ఆయన ద్వారా మేయర్‌కు కోర్టు ఖర్చుల సొమ్ము

అధికారులంత నీచులు కాదు కాబట్టి, ఆ రెండు శాఖల అధికారులు కొంత వెనకా ముందు ఆలోచన చేశారు.

మరోపక్క మేయర్‌కు ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఒక అకౌంట్ వుందని, దాని ద్వారా ఆమె హైదరాబాద్‌కు డబ్బు పంపిందని తెల్సిందట. అవసరాలకు తమకు అప్పు సొప్పు ఇచ్చి ఆదుకునే కామాక్షి ఫైనాన్స్ కంపెనీ అధినేత సి.తిరుపాల్‌రెడ్డిని ఆ బ్యాంక్‌కు పంపి, మేయర్ పేరుతో వుండే అకౌంట్ వివరాలు తెల్సుకుని రమ్మని పంపారు. అయితే ఆ బ్యాంక్‌లో మేయర్‌కు అసలు అకౌంట్ లేదు. మేయర్ పేరే కల్గి, అల్లీపురానికి చెందిన ఒక మహిళా అకౌంట్ నెంబర్ తీసుకున్నారట. అదే మేయర్ అకౌంట్ అని భ్రమపడి, కొంత అలజడి సృష్టించారు. కాదని తెల్సిన తర్వాత, మేయర్ కుమార్తె పేరుతో ఏదైనా అకౌంట్ వుందేమో చూడమని మళ్లీ పంపారట. తిరుపాల్‌రెడ్డి వల్ల ఆ పని కాలేదు. దానితో మాగుంట వారి కళ్యాణి ఫిలిమ్స్ అకౌంటింగ్‌గా పనిచేసే కొండయ్య అనే ఉద్యోగిని బ్యాంక్‌కు పంపారు. మాగుంట వారికి ఆ బ్యాంక్‌లో భారీస్థాయిలో

తరువ 14వ పేజీలో



ప్రథమ వార్షికోత్సవం

AIMS అనసూయ

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, పొగతోట, నెల్లూరు -1.

ఫోన్ : 0861 - 2326233, 6521699

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వంచే రెఫరల్ హాస్పిటల్‌గా గుర్తింపు పొంది ఈ క్రింది విభాగాలలో చికిత్సలకు ప్రభుత్వ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్. (in/out Patients).

BSNL ఉద్యోగులకు క్రెడిట్ సదుపాయం,

AP Transco ఉద్యోగులకు Cashless సదుపాయం కలదు.

- కార్డియాలజీ
- శస్త్రచికిత్సల విభాగము
- ఎముకల విభాగము
- స్త్రీ గర్భ కోశవ్యాధులు
- చిన్న పిల్లల విభాగము
- జనరల్ మెడిసిన్ విభాగము

- ఆధునిక ఇంటెన్సివ్ కేర్ యూనిట్
- సోనోస్ 7500 - 3డి ఎకో మిషన్ (USA)
- సెంట్రల్ మానిటర్ సిస్టమ్
- సర్వో వెంటిలేటర్స్ 300 (USA)
- ఆటో మాటిక్ డీ ఫిబ్రిలేటర్
- బ్లడ్ గ్యాస్ అనలైజర్ - సి-ఆర్మ్
- ట్రెడ్‌మిల్ టెస్ట్ మిషన్ - మొబైల్ ఎక్స్‌రే
- అల్ట్రా సౌండ్ & హోల్టర్ మానిటరింగ్
- 55 పడకల సదుపాయం

TTK. MEDI ASSIST, BAJAJ ALLIANZ, ALANKITA, RAKSHA TPA.
UNITED HEALTH CARE INDIA (P) Ltd.
STAR HEALTH AND ALLIED INDIA CO Ltd.
ICICI LOMBARD GENERAL INSURANCE CO Ltd.



మా సూపర్ స్పెషాలిటీ (28-05-08) ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సహకరించిన మా పేషంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా డాక్టర్లకు, మా స్టాఫ్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు...

డాక్టర్ పి.రజని. M.B.B.S.



డాక్టర్ వి.మురళీకృష్ణ M.D.,D.M. Cardio

వివాహ శుభాకాంక్షలు



ముక్కోటి దేవతల ఆశీస్సులే అక్షింతలుగా...
ఆకాశమే పందిరిగా...
భూమాత ఒడి పెళ్ళి వేదికగా...
పంచభూతాల సాక్షిగా...
ఏడడుగులతో... మూడుముళ్ళతో...
జంట మనసులను ఏకం చేసుకొని
నూరేళ్ల దాంపత్యజీవితంలోకి అడుగిడుతున్న

చి॥ శ్రీధర్‌రెడ్డి

చి॥ల॥సౌ॥ సంధ్యారెడ్డిలకు

వివాహ శుభాకాంక్షలు



టి. రమేష్
కావలి



వి. నాగేశ్వరరావు
మీ అక్క, బావగారు, బిడ్డలు
మీ పెదనాన్న, బిడ్డలు
నెల్లూరు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.